ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -122 పేజీలు - 08 వెల - 04/- శనివారం15 ఫిబ్రవరి 2025

## సబ్ కమిటీ నివేదిక రాగానే


# బీసీరక్షణ చట్టం

**బీసీ విద్యార్థుల డైట్ బకాయిలు చెల్లించండి**

**రెసిడెన్షియల్ కాలేజీలుగా రెండు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలు**

**అవసరమైన మేర మరిన్ని దోభీఘాట్ల నిర్మాణం**

**బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు**



అమరావతి,ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:

బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సచివాలయంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్ష చేశారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో రూ.13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో ఆరు వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు

మిగతాది 2లో...

# భారత్‌కు ఎఫ్35

# యుద్ధ విమానాలు.



**ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు**

**అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు**

**అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది**

**ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ**

వాషింగ్టన్ :ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం భారత దేశానికి అత్యాధునిక యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకు వచ్చారు. ప్రపంచం లోనే అగ్రశ్రేణి స్టెల్త్ ఫైటర్ జెట్లలో ఒకటైన లాక్‌హీడ్ మార్టిన్ ఎఫ్ 35 లైటెనింగ్ 2 వ రకం యుద్ధవిమానాలను భారత్‌కు అందించేందుకు సిద్ధమంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈ సంవత్సరం నుంచి భారతదేశానికి మిలిటరీ ఉత్పత్తుల అమ్మకాలను అనేక బిలియన్ డాలర్లకు పెంచుతామని,భారత దేశానికి ఎఫ్ 35 స్టెల్త్ ఫైటర్లను అందించడానికి మార్గం సుగమం చేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధాని నరేంద్రమోడీతో సంయుక్త పత్రికా సమావేశంలో పేర్కొన్నారు.

## 24వ తేదీన రైతుల ఖాతాల్లోకి

# పీఎం కిసాన్ నిధులు

రైతులకు కేంద్రం శుభవార్త

19వ విడత కిసాన్ నిధుల విడుదల

24వ తేదీన రైతుల ఖాతాల్లోకి జమ




న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి: రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల తేదీని ఖరారు చేసింది. ఫిబ్రవరి 24వ తేదీన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ చేస్తామని వెల్లడించింది. ఫిబ్రవరి 24వ తేదీన ప్రధాని మోడీ బీహార్‌లోని భాగల్పూర్‌లో పర్యటిస్తారని.. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పద్దతిలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తారని కేంద్ర ప్రభుత్వ తెలిపిందిమిగతాది 2లో...

## యువతిపై ప్రేమోన్మాది

# యాసిడ్ దాడి

**ఏపీలోని అన్నమయ్య జిల్లాలో ఘటన**

**ని తీవ్రంగా ఖండించిన సీఎం చంద్రబాబు**

**బాధితురాలికి మెరుగైన వైద్యం**

**ఈ ఘటన తీవ్ర ఆందోళనకు గురి చేసిందన్న మంత్రి నారా లోకేశ్**

**కఠిన చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం..**

**బాధితురాలికి అండగా ఉంటామన్న మంత్రి లోకేశ్**

2లో



## అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు...

**వివిధ స్థాయిల్లో బ్రాండ్ అంబాసిడర్లు**

**నామినేషన్ పద్ధతిలో అర్హత, నైపుణ్యం ఆధారంగా నియామకం**

**ఏడాది కాలానికి బ్రాండ్ అంబాసిడర్ల నియామకం**



2లో

## తిరుమలకి వచ్చే భక్తులకి

## రవాణా సౌకర్యంపై దృష్టిపెడతాం

**పళనిలో మీడియాతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్**

**పళని శ్రీ అర్ములిగ దండాయుధ మురుగన్ స్వామి వారి సన్నిధిలో పవన్ కళ్యాణ్**




ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:

జ్ఞానం సర్వసిరుల మూలం. విశ్వాన్ని చుట్టి వచ్చే విషయంలో తన సోదరుడు శ్రీ విఘ్నేశ్వరుడి చేతిలో ఓడి జ్ఞాన సంపన్నత కోసం ఆది దంపతుల ముద్దుల తనయుడు శ్రీ సుబ్రహ్మణ్యుడు భూమికి వచ్చారు. జ్ఞాన సముపార్జన కోసం వచ్చిన స్వామి పళని కొండపై వెలిశారు అని చెబుతారు. గొప్ప ఆధ్యాత్మిక కేంద్రమే పళని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రం. దండాయుధపాణిగా, పళని స్వామిగా, మురుగన్ గా పిలుచుకునే శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి సేవలో ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు శుక్రవారం పాల్గొన్నారు. దక్షిణ భారతదేశ ఆలయాల సందర్శనలో భాగంగా షష్ట షణ్ముఖ క్షేత్రాల పర్యటనలో శుక్రవారం పళనిలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి దర్శనానికి విచ్చేశారు. అర్ములిగు దండాయుధపాణి స్వామి వారి క్షేత్రంలో, ఉచ్ఛ కాల పూజలో పాల్గొన్నారు. రోప్ వే ద్వారా ఆలయానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారితో పాటు ఆయన కుమారుడు శ్రీ అకీరా నందన్, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ ఆనంద్ సాయి క్షేత్రాన్ని దర్శించారు.

## టాటా గ్రూప్ చైర్మన్

## చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం

ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారం ప్రకటించిన బ్రిటీష్



ముంబై,ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:

టాటా గ్రూప్ సంస్థల చైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటీష్ ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించింది.బ్రిటన్, భారత్ మధ్య వ్యాపార సంబంధాల కోసం ఆయన చేసిన కృషిని గుర్తించాలని బ్రిటీష్ ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఆయనకు 'మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్' అవార్డును ప్రదానం చేయనుంది.మిగతాది 2లో...

## రాజ్యాంగానికి తూట్లు

# పొడుస్తున్నారు

- **వల్లభనేని వంశీ అరెస్ట్ పై తీవ్ర స్థాయిలో స్పందించిన జగన్**
- **గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్**
- **తీవ్రంగా ఖండిస్తున్నట్టు ట్వీట్ చేసిన జగన్**
- **రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శలు**



గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ పై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు. వంశీ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో చట్టానికి, న్యాయానికి స్థానం లేకుండా పోయిందని విమర్శించారు. తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడూ, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు.మిగతాది 2లో...

## సమగ్ర తెలంగాణ ఉద్యమం

# చరిత్ర రావాలి

**ఎందరో ప్రాణ త్యాగాలు చేసినా..**

**ఒక్కరే చేసినట్లు ప్రచారం**

**దేవందర్ గౌడ్ విజయ తెలంగాణ పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్**



2లో

# యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి

అన్నమయ్యఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:
ఏపీలోని అన్నమయ్య జిల్లాలో ఓ యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. గుర్రంకొండ మండలంలోని ప్యారంపల్లె గ్రామానికి చెందిన యువతిపై జరిగిన ఈ దాడిని సీఎం చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే బాధితురాలికి మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. బాధిత యువతికి, ఆమె ఫ్యామిలీకి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు.
అటు ఈ ఘటనపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్ర ఆందోళనకు గురి చేసిందన్నారు. బాధితురాలికి మెరుగైన వైద్య సాయం అందించి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఆమె పట్ల అత్యంత పాశవికంగా వ్యవహరించిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని మంత్రి తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.ప్రేమ పేరుతో తమ కూతురును ఓ యువకుడు వేధిస్తుండడంతో తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి నిశ్చయం చేశారు. పెళ్లి చేసి పంపిస్తే కూతురు సంతోషంగా ఉంటుందని భావించారు. అయితే, ఆ యువకుడు పగతో తమ కూతురు జీవితాన్ని నాశనం చేస్తాడని ఊహించలేకపోయారు. ఏపీలోని అన్నమయ్య జిల్లా ప్యారంపల్లె గ్రామంలో ఓ యువతిపై ఘోరంగా అత్యాచారం జరిగింది. ప్రేమిస్తున్నానంటూ కొంతకాలంగా వేధిస్తున్న యువకుడే ఈ దారుణానికి పాల్పడ్డాడు. అత్యంత పాశవికంగా బాధితురాలి నోట్లో యాసిడ్ పోసి, తలపై కత్తితో పొడిచాడు. బాధతో అరుస్తున్నా కనికరించకుండా దారుణంగా అత్యాచారం చేసి పారిపోయాడు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.పోలీసులు, బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రంకొండ మండలంలోని ప్యారంపల్లె గ్రామానికి చెందిన యువతిని అమ్మచెరువు మిట్టకు చెందిన గణేష్ వేధింపులకు గురిచేశాడు. ప్రేమిస్తున్నాననంటూ వెంటపడుతుండేవాడు. ఈ విషయాన్ని ఆ యువతి తన తల్లిదండ్రులకు చెప్పింది. పెళ్లీడుకు వచ్చిన కూతురు అభాసుపాలవుతుందనే భయంతో తల్లిదండ్రులు ఆమెకు సంబంధం కుదిర్చి ఏప్రిల్ 29 న పెళ్లి నిశ్చయం చేశారు.ఈ విషయం తెలుసుకున్న గణేష్ ఆ యువతిపై కోపం పెంచుకున్నాడు. ఒంటరిగా వెళుతున్న సమయం చూసి యువతిపై దాడి చేశాడు. కత్తితో తలపై పొడిచి, నోట్లో యాసిడ్ పోశాడు. దారుణంగా అత్యాచారం చేసి పారిపోయాడు. యువతిని గమనించిన స్థానికులు ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించి బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితురాలు చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు తెలిపారు.

# భారత్‌కు ఎఫ్35 యుద్ధ విమానాలు.

(మొదటి పేజి తరువాయి)
ఈ క్రమంలో భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది. ఇందులో ప్రధాని మోదీ 2019 నాటి అమెరికా పర్యటనలో నిర్వహించిన 'హౌడీ మోదీ', ఆ తర్వాత 2020లో ట్రంప్ భారత్‌కు విచ్చేసినప్పుడు ఏర్పాటుచేసిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు కూడా ఉన్నాయి. ఈ పుస్తకంపై 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యూ ఆర్ గ్రేట్' అని రాసి ట్రంప్ సంతకం చేశారు. అనంతరం పుస్తకంలోని పేజీలను తిప్పుతూ వీరిద్దరూ ఉన్న ఫొటోలను మోదీకి ఆయన చూపించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'భారత ప్రధానికి ఆతిథ్యం ఇవ్వడం చాలా గౌరవంగా భావిస్తున్నా. చాలాకాలం నుంచి ఆయన నాకు గొప్ప స్నేహితుడు. మా మధ్య మంచి అనుబంధం ఉంది' అని కొనియాడారు. అటు మోదీ కూడా ఆయనపై ప్రశంసలు కురిపించారు. 'అమెరికా అధ్యక్షుడి నుంచి నేను నేర్చుకున్నది ఏంటంటే.. ఆయన దేశ ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యమిస్తారు. ఇది అభినందించదగ్గ విషయం. ఆయన లాగే నేను కూడా భారత ప్రయోజనాలకే అధిక ప్రాముఖ్యతనిస్తా' అని భారత ప్రధాని తెలిపారు. ట్రంప్‌తో భేటీ సందర్భంగా మోదీ పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఇరు దేశాల పరస్పర వాణిజ్య, రక్షణబంధం బలోపేతానికి కట్టుబడి ఉన్నట్లు దేశాధినేతలు తెలిపారు. అమెరికా పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ భారత్‌కు తిరుగుపయనమయ్యారు.
భారత ప్రధాని మోదీని అద్భుతమైన నాయకత్వం ఉన్న వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఈ క్రమంలో భారత్‌కు మోదీ లాంటి నాయకుడు ఉండటం గర్వ కారణమని తెలిపారు. చాలా ఏళ్లుగా మోదీ తనకు గొప్ప స్నేహితుడన్న ట్రంప్.. ఆయనను కలవడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. భారత్‌తో మా స్నేహబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందన్నారు. త్వరలో భారత్‌తో ఒక భారీ వాణిజ్య ఒప్పందం జరగనుందని, భారత్, అమెరికా కలిసి పనిచేస్తే, ప్రపంచం ఒక గొప్ప శక్తిగా మారుతుందని వెల్లడించారు
ట్రంప్. ఈ సందర్భంగా ట్రంప్ ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగించడానికి తన కృషి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తాను శాంతి కోసం పనిచేస్తున్నానని, గత పాలకుల కారణంగా అమెరికా పాలన గాడి తప్పిందన్నారు. ఇప్పుడు అమెరికాను తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నానని ట్రంప్ అన్నారు.

# సబ్ కమిటీ నివేదిక రాగానే బీసీరక్షణ చట్టం

. విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పెటటెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటెమ్స్ అందించ లేదని, రూ.18 కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించగా, ఈ పక్రియ కూడా మార్చి మూడవ వారం నాటికి పూర్తవ్వాలన్నారు. బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్పెండింగ్ ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485 హాస్టళ్లలో 2024 మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33 కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు. డైట్ ఛా÷-జర్గ÷స్‌కు సంబంధించి రూ.185.27 కోట్లు పెండింగులో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52 కోట్ల చెల్లింపునకు సీఎం అంగీకారం తెలిపారు. అదే విధంగా కాస్మోటిక్ బిల్లులు రూ.29 కోట్లు చెల్లించాలని ఆదేశించారు. అలాగే హాస్టళ్ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మకూరు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బీసీ గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు. కుప్పంలోనూ బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులుబీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేబినెట్లో కూడా ఆమోదం తెలిపామని, ఈ మేరకు అవసరమైతే న్యాయపోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే ప్రతి కార్పొరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, దీనిపై ఇప్పటికే విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రజకులకు మేలు చేకూరేలా రాష్ట్రంలో 2014-19 మధ్య నిర్మించిన దోబీ ఘాట్ల మరమ్మతులు, అవసరమైన చోట కొత్తవి నిర్మించడంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. రానున్న బ్జడెట్ లో కేటాయించే నిధులతో రాష్ట్రంలో బీసీ భవనాలు పూర్తి చేయాలని ఆదేశించారు. 2014 నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా లబ్దిపొందిన వారి సమాచారాన్ని సేకరించాలని, వృత్తి ప్రామాణికంగా రుణాలు తీసుకున్న వారు ప్రస్తుతం ఎంతమంది కొనసాగిస్తున్నారో ఆడిట్ చేయాలని ఆదేశించారు. బీసీలను హత్య చేసిన వారికి శిక్ష పడాలివైసీపీ హయాంలో బీసీలను ఊచకోత కోశారని, వారి హత్యలపైనా విచారణ వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశం మేనిఫెస్టోలో కూడా పొందుపరిచామని, అవసరమైతే ప్రత్యేక కమిషన్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని సబ్ కమిటీ నివేదిక రాగానే అమల్లోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో 2014-19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో 13 కాపు భవనాలను మంజూరు చేసింది. అందులో 5 భవనాల నిర్మాణాలను ప్రారంభించగా, గత ప్రభుత్వం నిలిపేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేసింది. అవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయని అధికారులు వివరించారు. నిర్మాణంలో ఉన్న 42 కాపు కమ్యూనిటీ హాళ్లు కూడా వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ ముసుగులో నేరస్థుల రాక

## ఎంత ప్రమాదమో గత ఐదేళ్లలో చూశాం పార్టీ నేతలతో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

అమరావతి,ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:
నేరస్థులు రాజకీయ ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వారు ఇప్పుడు కొత్త దారులు వెతుక్కుంటున్నారన్నారని జగన్‌ను, వైకాపాను ఉద్దేశించి అన్నారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించాలన్నది వారి తాపత్రయమని మండిపడ్డారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు వారు వెనుకాడరని స్పష్టం చేశారు. నా దళితులు.. నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలని వెల్లడించారు. ఆటవిక రాజ్యంలోనే దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరుగుతాయని.. మనది ప్రజాస్వామ్యం,



ఇక్కడంతా చట్టపరంగానే పరిపాలన సమర్థంగా నడుస్తుందని పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, కార్యకర్తల సంక్షేమంపై ప్రధానంగా చర్చించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు సమావేశంలో చంద్రబాబు నిర్ణయించారు. ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏఎస్ రామకృష్ణలతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ మెజారిటీతో ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌లను గెలిపించాలని తెలిపారు. ఈ భేటీలో నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, చింతమనేని ప్రభాకర్, జవహర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు

(మొదటి పేజి తరువాయి)
అక్రమ అరెస్టులతో అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని జగన్ సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. వంశీ భద్రతకు ఎలాంటి సమస్య వచ్చినా కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. “మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వ్యవహారంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత అన్యాయంగా ఉంది. గన్నవరం కేసులో తనపై టీడీపీ వాళ్లు ఒత్తిడి తెచ్చి తప్పుడు కేసు పెట్టించారంటూ ఓ దళిత యువకుడు సాక్షాత్తు జడ్జి ముందు వాంగ్మూలం ఇచ్చి అధికార పార్టీ కుట్రను బట్టబయలు చేశాడు. దాంతో తమ బండారం బయటపడిందని, తమ తప్పులు బయటికి వస్తున్నాయని తట్టుకోలేక, దాన్ని కూడా మార్చేసేందుకు చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారు. వాంగ్మూలం ఇచ్చిన రోజే ఆ దళిత యువకుడి కుటుంబంపైకి పోలీసులు, టీడీపీ కార్యకర్తలు వెళ్లి బెదిరించడం కరెక్టేనా? ఈ కేసు సుప్రీంకోర్టు దృష్టిలో ఉంది. సుప్రీం ఆదేశాలతో దిగువ కోర్టు ఈ కేసును విచారిస్తోంది. అలాంటప్పుడు పెట్టింది తప్పుడు కేసంటూ వాస్తవాలు బయటికి వస్తుంటే మొత్తం దర్యాప్తును, విచారణను, చివరికి జడ్జిని, న్యాయ ప్రక్రియను అపహాస్యం చేస్తుండడం అధికార దుర్వినియోగం కాదా?” అంటూ జగన్ ప్రశ్నించారు. మరోవైపు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిపై తప్పుడు కేసును తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. కల్యాణ మంటపం ప్రాంగణంలో అబ్బయ్య చౌదరి డ్రైవర్ ను టీడీపీ ఎమ్మెల్యే బూతులు తిట్టి, తిరిగి అబ్బయ్య చౌదరిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గం అని జగన్ పేర్కొన్నారు. టీడీపీ ఎమ్మెల్యే ఏం తిట్టారో ఆ వీడియోనుకోట్ల మంది ప్రజలు చూశారు... మరి చర్యలు ఎవరిపై తీసుకోవాలి?” అని ప్రశ్నించారు. “చంద్రబాబు గారూ... ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక ప్రజల దృష్టి మరల్చేందుకు మా పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెడుతూ, అక్రమ అరెస్టులు చేస్తున్నారు... మీ తప్పులను ప్రజలే తమ డైరీల్లో రికార్డు చేసుకుంటున్నారు... మీరు తగిన మూల్యం చెల్లించక తప్పదు” అంటూ జగన్ ట్వీట్ చేశారు.

# 24వ తేదీన రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు

(మొదటి పేజి తరువాయి)
. అలాగే.. బీహార్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం భాగల్పూర్‌లో ఏర్పాటు చేసే సభలో పాల్గొని మోడీ ప్రసంగిస్తారు. పీఎం కిసాన్ నిధుల కోసం ఎదురు చూస్తోన్న రైతులకు ఇది ఒక శుభవార్త అనే చెప్పాలి. కాగా, దేశంలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం చేయడం కోసం 2019లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఈ స్కీమ్ కింద అర్హులైన ప్రతి రైతుకు రూ.2 వేల చొప్పున మొత్తం మూడు విడతల్లో ఏడాదికి రూ.6 ఆర్థిక సహాయం అందజేస్తోంది. ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో రైతులకు ఖాతాల్లో కేంద్రం నిధులు జమ చేస్తోంది. ఇందులో భాగంగానే.. 2024, అక్టోబర్ 5న 18వ విడత పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 24న 19 విడత నిధులను రైతుల అకౌంట్లలో వేయనుంది.

# అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు...

(మొదటి పేజి తరువాయి)
రాష్ట్ర రాజధాని అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ అనుమతితో వివిధ స్థాయిల్లో బ్రాండ్ అంబాసిడర్లను నియయమించుకునేలా కార్యాచరణ రూపొందించనున్నారు. సుస్థిరత, అభివృద్ధి, ఆవిష్కరణ, సామాజిక స్థితి ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లుగా ఎంపిక చేయనున్నారు. ముఖ్యంగా, రాజధాని ప్రాంత ప్రజలతో మమేకమైన వారిని ఎంపిక చేయాలని నిర్ణయించారు.
నామినేషన్ ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని, సీఎం లేదా సీఎంవో నామినేట్ చేసినవారిని నియమించేందుకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. నామినేషన్లతో పాటు నైపుణ్యం, అర్హత, స్థాయి ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఈ బ్రాండ్ అంబాసిడర్ల నియామకం ఏడాది కాలానికి వర్తించనుంది. అంతర్జాతీయ నగరంగా అమరావతిని ప్రమోట్ చేయడం, పెట్టుబడులు ఆకర్షించడం ఈ కార్యాచరణ వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశాలు.

# టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం

(మొదటి పేజి తరువాయి)
. ఆయనకు 'మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్' అవార్డును ప్రదానం చేయనుంది. ఈ మేరకు బ్రిటిష్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నట్టు చంద్రశేఖర్ పేర్కొన్నారు. టెక్నాలజీ, హాస్పిటాలిటీ, ఉక్కు, రసాయనాలు, ఆటోమోటివ్ రంగాల్లో యూకేతో పటిష్టమైన, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించడం టాటా గ్రూప్‌నకు గర్వకారణం. జాగ్వార్ ల్యాండ్ రోవర్, టెట్లీ లాంటి మా ఐకానిక్ బ్రిటీష్ బ్రాండ్లు మాకెంతో గర్వకారణమైనవి. యూకేలోని మా సంస్థల్లో 70, 000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నార'ని చంద్రశేఖరన్ ట్వీట్ చేశారు. లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, వార్విక్ విశ్వవిద్యాలయం, స్వాన్సీ విశ్వవిద్యాలయంతో సహా బ్రిటన్‌లో ఉన్న గొప్ప సంస్థలతో తాము విద్యా భాగస్వామ్యాలను ఆస్వాదిస్తున్నామన్నారు. తనకు గౌరవనీయ అవార్డు ప్రకటించినందుకు బ్రిటిష్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. చంద్రశేఖరన్ అక్టోబర్2017, జనవరిలో టాటా గ్రూప్ చైర్మన్‌గా నియమితులయ్యారు.

# సమగ్ర తెలంగాణ ఉద్యమం చరిత్ర రావాలి

## ఎందరో ప్రాణ త్యాగాలు చేసినా..ఒక్కరే చేసినట్లు ప్రచారం

## దేవందర్ గౌడ్ విజయ తెలంగాణ పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్




హైదరాబాద్,ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:
తెలంగాణ ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ రచించిన 'విజయ తెలంగాణ' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ జలవిహార్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా సీఎం హాజరయ్యారు. 'తెలంగాణ ఉద్యమంపై లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు. ఉద్యమంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నా.. ఒక కుటుంబమే పాల్గొన్నట్టు వక్రీకరించారు. దేవేందర్‌గౌడ్ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నారు. తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారు. గోదావరి జలాలు తెలంగాణలో పారించేందుకు ఆయన ఉద్యమం చేపట్టారు. దేవేందర్‌గౌడ్ పాదయాత్ర వల్లే ఆనాడు ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టింది. ఉద్యమం సమయంలో ప్రజలంతా టీజీ అని వాహనాలు, బోర్డులు, గుండెల మీద రాసుకున్నారు. ప్రజలు కోరుకున్న విధంగానే ఇప్పుడు టీఎస్‌ను టీజీగా మార్చాం అని సీఎం వివరించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో తెలంగాణ అంటే షార్ట్ కట్‌లో 'టీజీ' అని మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ గుండెల మీద రాసుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ అంటే టీజీ కాకుండా టీఎస్‌గా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందని.. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులకు గుర్తుగా టీఎస్‌ను కాస్తా టీజీగా మార్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. టీఎస్‌ను టీజీగా మార్చాలని అనుకున్నప్పుడు దేవేందర్ గౌడే గుర్తొచ్చారు. ఉద్యమంలో టీజీని గోడలపైనే కాదు.. గుండెల మీద రాసుకున్న వ్యక్తి దేవేందర్ గౌడ్' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంపై చర్చ లోతుగా జరగాలి. ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాలన్నారు. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధనలో కేవలం ఒక్క కుటుంబమే పాల్గొన్నట్లు చరిత్ర వక్రీకరించారు. కానీ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన జయజయహే తెలంగాణ పదేళ్లు నివురుగప్పిన నిప్పులా ఉందని.. మేం అధికారంలోకి రాగానే జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా మార్చామని గుర్తు రేవంత్ రెడ్డి చేశారు. కార్యక్రమంలో హిమాచల్ గవర్నర్ దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం15 ఫిబ్రవరి 2025

# నంద్యాల జిల్లాలో ఘనంగా దామోదర సంజీవయ్య జయంతి వేడుకలు.!

**-పేద దళిత వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహెూన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య.**
**-దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 14:
పేద దళిత వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహెూన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 104వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవికాంత్ బాబు, కాసన్న, రమేష్ నాయక్, బాల నాగన్న, మురళి దళిత సంఘాల నాయకులు కొమ్ము పాలెం శ్రీనివాస్, సతీష్ కుమార్, దండు వీరయ్య, చిటికెల సలోమి, సఫాయి కర్మచార కమిటీ సభ్యులు చెన్నమ్మ, మహేశ్వరమ్మ, రవికుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో జన్మించిన తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య దళిత పేద వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయ వ్యక్తి అని కొనియాడారు. పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు ఆనాడే అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అమలుకు కృషి చేసిన దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులన్నారు. కర్నూలు జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు ఆరోజుల్లోనే గాజులదిన్నె ప్రాజెక్టు, వరదరాజస్వామి గుడి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి సాగు, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేశారని కలెక్టర్ వివరించారు. కార్మిక శాఖ మంత్రిగా, పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అనేక వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టి కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. నీతి, నిజాయితీ, స్వశక్తితో ఉన్నత పదవులను అధిరోహించి స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా ప్రజల్లో నిలిచారన్నారు దేశ, రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేయడంతో పాటు పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలకు అనేక సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉండి దేశ భవిష్యత్తు కోసం కీలకపాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ లో సేకరించిన భూములు పేద రైతుల సాగు కోసం మాత్రమే ఇచ్చామని క్రయవిక్రయాలు జరుపుకునేందుకు అవకాశం లేదని ఈ విషయం ప్రజల్లోకి వెళ్లే చూడాలని సంఘాల నాయకులను కలెక్టర్ కోరారు. కుల ధృవీకరణ రద్దు అంశంపై చట్ట పరంగా అనేక చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. దళిత సంఘాల నాయకులు దామోదరం సంజీవయ్య గురించి అనే విషయాలు వెల్లడించి భావితరానికి గుర్తు చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ భారత




రాజ్యాంగం వచ్చిన తర్వాత దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి దామోదరం సంజీవయ్యని అన్నారు. కష్టకాలంలో విద్యాభ్యాసాన్ని కొనసాగించి అనేక సవాలను ఎదుర్కొని తొలి దళిత ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన వ్యక్తి కాకుండా భారత ప్రభుత్వంలో కార్మిక పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నత పదవులు అలంకరించి దేశానికి అనేక సేవలందించారని కొనియాడారు. అంతకుముందు దళిత సంఘాల నాయకులు దళితుల సంక్షేమం కోసం దామోదరం సంజీవయ్య చేసిన సేవలను వివరించారు.

## భవ సాగరాన్ని దాటించేది భగవన్నామమే

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**



ఆంధ్ర ప్రగతి ఎమ్మిగనూరు ఫిబ్రవరి 14:
భవ సాగరాన్ని దాటించేది భగవంతుడి నామమేనని, భగవంతుడు – భగవన్నామం వేరు కాదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణం, మిలిటరీ కాలనీలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై గీతా ప్రచారకులు యం.నాగరాజు స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మీసాలబండ నీలకంఠ, కమిటీ సభ్యులు బోడ గోవిందు, యు.టి. వి. రామన్న, ఆలయ అర్చకులు జి.పి. గోపాల్ స్వామి, భజన మండలి అధ్యక్షులు గోరంట్ల పాండు, హార్మోనిష్ఠ రామాంజనేయులు, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు ఆర్. సత్యనారాయణ రెడ్డి, జిల్లా గోరక్షా సంయోజక్ శ్రీరాములు యాదవ్, సత్సంగ ప్రముఖ్ దమాం జగదీశ్, మహిళా ప్రముఖ్ తులశమ్మ, ధర్మ రక్షక్ వి.మహేశ్, గురురాజు, యం.నాగరాజు, బోడ అన్నపూర్ణమ్మ, శ్రీదేవి, రాజేశ్వరి, శారద, గీతా, ఉషారాణి, కె.శేఖర్, తిరుమలమ్మ, లక్ష్మీతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


## పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

**-రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**
**-కంటి చూపు మెరుగుపరుచుకోండి - జిల్లా కలెక్టర్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 14:
కంటి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి వక్రీభవన లోపాలు ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం కంటి అద్దాలను పంపిణీ చేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం క్రాంతి నగర్ లోని ఏపీ మోడల్ స్కూల్ లో కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డా. మాధవీలత, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సిసీలియా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ లో 3961 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి వక్రీభవన లోపాలున్న 44 మంది విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యార్థులు టాబ్ లు, సెల్ ఫోన్లు వినియోగించి కంటి చూపుకు దూరమవుతున్నారని ఆటపాటలు చదువు మీద ఏకాగ్రత ఉంచి చూపును సంరక్షించుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం ఆనందంగా ఉందని అదే రీతిలో పిన్నవయసులోనే చూపు మందగించిన విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వడం బాధాకరంగా కూడ ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19 లక్షల 60 వేల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం కంటి అద్దాలను పంపిణీ చేస్తోందన్నారు. దాదాపు 90 వేల మంది విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వాలని ఆంత్రోపాలజిస్ట్ సూచించారని, ఆ మేరకు ప్రభుత్వం 2.5 కోట్లు ఖర్చుపెట్టి కంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తమ కళ్ళను జాగ్రత్తగా కాపాడుకునేందుకు విద్యార్థులు ఫాస్ట్ ఫుడ్ కు అలవాటు పడకుండా ఏ విటమిన్ గల ఆహార పదార్థాలు, ఆకుకూరలు, పప్పు దినుసులు, గుడ్లు, పాలు, పండ్లు, చేపలు సేవించాలన్నారు. ఏపీ మోడల్ స్కూల్ లో కంటి సమస్యలు ఉన్న 44 మంది విద్యార్థులకు కంటి అద్దాలు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో కంటి అద్దాలు లేకుండా ఏ విధంగా ఉండగలమో అన్న ఆలోచన ప్రతి విద్యార్థికి రావాలన్నారు. కంటి చూపు మెరుగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సైన్స్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని ఆచరించాలన్నారు. చదువుతోపాటు ఆటపాటల్లో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని పెంపొందించుకొని అన్ని పోటీ పరీక్షల్లో భాగస్వాములు అయితేనే జీవితంలోరాణించగలుగుతారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మాటలు విని చదువు పట్ల శ్రద్ధ వహించాలని కలెక్టర్ హితవు పలికారు.

## ఎస్ఎస్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14: నంద్యాల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ మున్సిపల్ హైస్కూల్ పక్కన అరుణ్ ఐస్ క్రీమ్ షాప్ ఎదురుగా నూతనంగా ముంతాజ్ బేగం , మన్సూర్ మరియు వారి కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన ఎస్ఎస్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ.. నంద్యాలలో మహిళలకు కుట్టు మిషన్లు నేర్పించడం వారికి కావాల్సినటువంటి పరికరాలను సమకూర్చడం లాంటి యూనిట్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆడవారికి ఇదొక ఉపాధి అవకాశం గా ఉంటుందని వారి కాళ్ళ మీద వారు నిలబడే అవకాశాన్ని శుక్రవారం నాడు ముంతాజ్ బేగం వారి కుటుంబ సభ్యులు కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మున్న , అమనుల్లా , పులికొండన్న , టైలర్ శీను మరియు టైలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో సమావేశమైన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14:



రాష్ట్రంలోని జాతీయ రహదారుల పురోగతి, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల విడుదల, నంద్యాల జిల్లాలో నిర్మాణంలో ఉన్న కర్నూలు – ధోర్నాల 340-%ఎ% జాతీయ రహదారి, నిర్మాణం చేపట్టాల్చిన కల్వకుర్తి – నంద్యాల, నంద్యాల – జమ్మలమడుగు 167కె జాతీయ రహదారుల వెంట భూసేకరణ, రైతుల భూముల నష్టపరిహారం, రైతుల అభ్యంతరాలు, జాతీయ రహదారుల క్రింద అండర్ ఫాస్ రోడ్లు, రోడ్డు అలైన్ మెంట్ మార్పులు, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని ఆయన కార్యాలయంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశమయ్యారు. రైతుల అభ్యంతరాలు పరిగణలోకి తీసుకొని న్యాయం చేయాలని కేంద్ర మంత్రి కి ఎంపీ శబరి విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారుల ప్రక్కన ఉన్న గ్రామాల్లో ని ఇబ్బందులు కూడా పరిష్కరించాలని ఆమె కోరారు.

## తిరుపతి కేంద్రంగా కొత్తగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

**నంద్యాల జిల్లా రైల్వే సమస్యలు పరిష్కరించండి.!**
**-కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు వినతి పత్రం అందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14:
విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న కొత్త రైల్వే జోన్ లో రాయలసీమ రైల్వే ప్రాంతాలు బైఫర్ గేషన్ చేసి , తిరుపతి కేంద్రంగా కొత్తగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని, నంద్యాల జిల్లా లోని రైల్వే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి వినతి పత్రం అందించారు.
ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం కావున ప్రాంతీయ అసమానతలు రాబోయే కాలంలో జరిగే అవకాశం వుందని, ముందుగా అన్యాయం, నష్టం జరిగే అవకాశం రాయలసీమ వాసులకు వుందని కావున రాయలసీమ ప్రాంతం పరిది లో వున్న రైల్వే స్టేషన్ లు రాయలసీమలో హెడ్ క్వార్టర్ పరిదిలో వుండవలసిన అవసరం ఎంతైనా వుందని, తిరుపతి కేంద్రంగా కొత్తగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు.
1)కర్నూలు రైల్వే స్టేషన్ రాయలసీమ లోని ప్రాంతం, ఇక్కడ వున్న రైల్వే స్టేషన్ తెలంగాణ రాష్ట్రం హైదరబాద్ డివిజన్ పరిదిలో వుందని,ఈ కర్నూలు రైల్వే స్టేషన్ ను గుంతకల్లు డివిజన్లో కలపాలని, 2)నంద్యాల రైల్వే స్టేషన్ రాయలసీమలోని ఒక ముఖ్య ప్రాంతమని, నంద్యాల రైల్వే స్టేషన్ కోస్తాంధ్ర గుంటూరు డివిజన్ పరిదిలో వుందని ,ఈ నంద్యాల రైల్వే స్టేషన్ ను గుంతకల్లు డివిజన్ లో కలపాలని,3) తిరుపతి, కడప రైల్వే స్టేషన్లు గుంతకల్లు డివిజన్ లో ఉన్నాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రికి వివరించి ఈ మూడు రైల్వే స్టేషన్ లను కలిపి కొత్త డివిజన్ తిరుపతి కేంద్రంగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటు చేసి కొత్తగా ఏర్పాటు కాబోయే విశాఖపట్నం రైల్వే జోన్ లో కలిపి రాయలసీమ ప్రాంత వాసుల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని కోరారు. అలాగే విశాఖపట్నం – తిరుపతి ఎక్స్ ప్రెస్ ట్రైన్ ను నంద్యాల వరకు పొడిగించాలని, (ట్రైన్ నెంబరు 17477/17488) ప్రస్తుత రూట్విశాఖపట్టణం – విజయవాడ – తిరుపతి – కడప వరకు నడుస్తున్న ఈ రైలును గుంతకల్లు వరకు నడిపేందుకు ఇటీవల రైల్వే అధికారులు ప్రతిపాధనలు చేశారని, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కడప, నంద్యాల మీదుగా ఈ రైలు గుంతకల్లు వరకు నడపాలని, దీంతో నంద్యాల నుంచి తిరుపతి కి కనెక్టివిటీ పెరిగి రైలు ప్రయాణికులకు మేలు జరుగుతుందని కేంద్ర మంత్రి కి ఎంపీ శబరి వివరించారు. అలాగే నంద్యాల జిల్లా బేతంచెర్ల రైల్వే స్టేషన్ లో కరోనా కు ముందు అమరావతి 17225/17226, ప్రశాంతి 18463/18464, కొండవీడు 17211/17212 రైళ్లకు స్టాఫ్ ఉండేదని, కరోనా తర్వాత బేతంచెర్ల రైల్వే స్టేషన్ లో రైళ్లు ఆగడం లేదని, దీంతో తూర్పు వైపు గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, అన్నవరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, హౌరా వరకు, పరమడ వైపు అనంతపురం, పుట్టపర్తి, హిందూపూర్, గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, బెంగళూరు, ప్రాంతాలకు వెళ్లే రైలు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, గత నెల మొదటి వారంలో దక్షిణ మధ్య రైల్వే అధికారులు కొత్తగా, ప్రయోగాత్మకంగా 57 రైళ్ల ను 6 నెలల పాటు వేరువేరు ప్రాంతాలలో స్టాఫ్ లు ఇచ్చారని, 17216 ధర్మవరం – మచిలీపట్టణం రైలుకు మార్కాపురం, గిద్దలూరులలో స్టాఫ్ లు ఇచ్చారని, 17216 కొండవీడు ఎక్స్ ప్రెస్ కు కంభం లో స్టాఫ్ ఇచ్చారని ఈ ప్రతిపాధనలో బేతంచెర్ల లేదని ఈ సమస్య పరిష్కరించాలని, నంద్యాల పట్టణం, సమీపంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం అండర్ రైల్వే బ్రిడ్జిలు మంజూరు చేయాలని తదితర రైల్వే సమస్యలపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి పత్రం రూపంలో అందజేశారు. తమ వినతి కి కేంద్ర రైల్వే శాఖ మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల ఆమె ధన్యవాదములు తెలిపారు.







# ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి ఎకరాకు నీళ్లు అందించడమే బిజెపి లక్ష్యం.!



**-పోలవరం నిర్మాణానికి భారీగా నిధులు అందించిన ఘనత ప్రధానికే దక్కుతుంది.**

**-ప్రపంచదేశాల సమస్యలు పరిష్కరిస్తున్న ప్రధాని మోది.**

**-నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14:
ఆంధ్రప్రదేశ్ లో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే బిజెపి లక్ష్యమని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు పేర్కొన్నారు. బనగానపల్లి లో ఊహని విధంగా బనగానపల్లి అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అన్ని మండల అధ్యక్షులు తో పాటు 1000 మంది కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ ఆకట్టుకుంది. బనగానపల్లి పురవీధుల్లో బైక్ ర్యాలీ ముందు కార్యకర్తలు డప్పులు వాయిస్తూ , పూల వర్షం కురిపిస్తూ కోలాహలం మధ్యలో అభిరుచి మధు కు గజమాలలతో స్వాగతం పలికారు.పురవీధుల్లో కార్యకర్తలకు జోష్ నింపడానికి మండల అధ్యక్షులతో పాటు అభిరుచి మధు చిందులు వేయడంతో కార్యకర్తల కేకలతో మారుమ్రోగింది.స్థానిక సుబ్బారెడ్డి ఫంక్షన్ హాల్ లో బిజెపి కార్యకర్తల సమావేశంలో వైసిపి కి చెందిన 200 మంది జిల్లా అధ్యక్షులు అభిరుచి సమక్షంలో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు బిజెపి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.రైతులు ఆనందంగా అంటే రాష్ట్రం,దేశం అన్నపూర్ణగా మారుతుందని అన్నారు.ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తూ గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్లక్షం వహించడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం,కూటమి ప్రభుత్వ నాయకుల కోరిక మేరకు పోలవరం ప్రాజెక్టు కు భారీ నిధులు అందించారని అన్నారు.రెండెల్లో పూర్తి చేయడానికి కేంద్రం మరిన్ని నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కును కాపాడేందుకు విశాఖ ఉక్కు కర్మాగారానికి భారీ నిధులు అందించి తోడ్పాటు అందించారని గుర్తుచేశారు.విశాఖ రైల్వే జోన్ రావడంతో వ్యాపారపరంగా,ఆర్థికంగా ,అభివృద్ధి పరంగా ఎందరికో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.దేశంలో 19 రాష్ట్రాల్లో బిజెపి హవాసాగుతున్నా ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.విపక్షాలు ప్రధాని మోది పై పలు విమర్శలు చేసేవారని,విదేశాలకు అప్పులకోసం వెళుతున్నారని ఆరోపించేవారని అన్నారు.ప్రస్తుతం ప్రపంచదేశాల సమస్యలు ప్రస్కడించడానికి ప్రధాని మోది సూచనలు,సలహాలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు.రాష్ట్రంలో బిజెపి బలోపేతానికి ప్రతి కార్య కర్త సైనికుల్లా పనిచేయాలన్నారు.భారత సరిహద్దులో సైన్యం లా బిజెపి కి ప్రతి కార్యకర్త ఒక సైనికుడని అభివర్ణించారు.స్థానిక నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో శివ కృష్ణ యాదవ్, కశెట్టి చంద్ర శేఖర్,ఉపేంద్రనాథ్ రెడ్డి,లక్ష్మి రెడ్డి,రమేష్ బాబు,యాదగిరి,రామ సుబ్బయ్య,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు-కూలీ విస్మరించి సంపన్నులు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసే కేంద్ర బడ్జెట్

**-పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14:
వికసిక్ భారత్ -2047 లక్ష్యమంటూ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ (50,65,345 కోట్లు) సంపన్నులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేదే తప్ప, సామాన్య ప్రజలు, రైతు కూలీలకు, కౌలు రైతులకు, కార్మికులకు, మహిళలకు ప్రయోజనం లేదని రఫీ విమర్శించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి. రఫీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను అడియాసలు చేసింది. విభజన హామీలను పక్కనపెట్టి, రాష్ట్రానికి మొండి చేయి చూపించింది. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, ఐఐఎస్ఈఆర్, గిరిజన యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, దుగ్గరాజుపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ స్టీల్ ప్లాంట్, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రాజధాని నిర్మాణానికి నిధుల ప్రస్తావనే లేదు. నిధులు కేటాయించకుండా ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది. దేశంలో నూటికి 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసారంగానికి కేవలం 2.51 శాతం (1,71,437 కోట్లు) కేటాయించి చేతులు దులుపుకున్నది. ఎరువుల సబ్సిడీలో 3,412 కోట్లకు కోత విధించింది. వ్యవసాయ కూలీల, కౌలు రైతుల గురించి బడ్జెట్లో కనీస ప్రస్తావనే లేకుండా పోయింది. అంతేకాకుండా పంటలకు గిట్టుబాటు ధరలు, కనీస మద్దతు ధరలు సంబంధించి బడ్జెట్లో జాడే లేదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 2020-21 బడ్జెట్లో 1,11,170.86 కోట్లు కేటాయిస్తే, నేటి బడ్జెట్లో 86 వేల కోట్లు మాత్రమే కేటాయించడం గ్రామీణ ప్రజల ఉపాధి పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లం అవుతున్నది. విద్య, వైద్య రంగాలకు సైతం అరాకొర నిధులే కేటాయించారు. ఆదాయపన్ను పరిమితిని 12 లక్షలకు పెంచడం మినహాయించి, ఈ బడ్జెట్లో సామాన్యులకు ఒరిగిందేమీ లేదు. ఇది అంకెల గారడి బడ్జెట్ మాత్రమే. పోలవరం ప్రాజెక్టుకు ఈ బడ్జెట్లో 5,396 కోట్లు కేటాయిస్తే నిర్వాసితుల పరిహారం, పునరావాసం గురించి కనీస ప్రస్తావనే లేదు. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 47 వేల కోట్లు విలువ చేసే వాటాలను ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని నిర్ణయించింది. భారత బీమా రంగంలోకి 100% ఎఫ్డిఐలనుఅనుమతి ఇచ్చిందని. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను మరింత వేగవంతం చేయడానికి కేంద్రం ముందుకెళు తున్నది. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్నది. పేదలు, యువత, రైతులు , మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమంటూనే బడ్జెట్లో మాత్రం వారికి మొండి చేయి చూపారు. కార్పొరేట్లకు మాత్రమే ప్రయోజనం చేకూరే బడ్జెట్, ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్. వ్యవసాయ రంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి . ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీల అమలుకు సంబంధించి, రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు.

# వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి.

**-తెలుగుదేశం, వైయస్సార్సీపి పార్టీ ఎంపీలు వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలి.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14:
నంద్యాల పట్టణంలోని స్థానిక గాంధీ చౌక్ నందు సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దేశవ్యాప్త నిరసనలో భాగంగా వక్ఫ్ రక్షణ సమాజ భద్రత అను నినాదంతో వక్ఫ్ సవరణ చట్టం 2024 ను బిజెపి గవర్నమెంట్ వెంటనే ఉపసంహరించుకోవాలని నిరసన తెలియజేయడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లుకు తెలుగుదేశం పార్టీ మరియు జేడియు ఎంపీలు మద్దతు ఇవ్వకూడదని అదేవిధంగా గత ఎన్నికల్లో టిడిపి నాయకులు ఓట్లు అడుగుతూ కూటమి ప్రభుత్వంలో మీరు బిజెపికి ఓట్లు వేయడం లేదు టిడిపికి ఓట్లు వేస్తున్నారు. మైనార్టీలకు మరియు దళితులకు టిడిపి అండగా ఉంటుందని ఆ రోజు మీరు ఓట్లు వేయించుకున్నారు ఈరోజు మీరు మైనార్టీలకు మరియు దళితులకు అండగా నిలబడ వలసిన అవసరం ఉంది మైనార్టీ హక్కులైనా వక్ఫ్ బోర్డు భూములను బిజెపి ప్రభుత్వం కొల్లగొట్టాలని చూస్తుంది దానిని టిడిపి ప్రభుత్వం వ్యతిరేకించి పార్లమెంట్లో బిల్లు ఉపసంహరించుకోలా చేయాలని డిమాండ్ చేశారు.
రాష్ట్ర ఉపాధ్యక్షులు అతావుల్లా ఖాన్ మాట్లాడుతూ.. దేశంలో రోజురోజుకీ మైనార్టీలపై, దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని అందులో భాగంగానే ఈ వక్ఫ్ బిల్లును బిజెపి గవర్నమెంట్ ప్రవేశపెట్టడానికి చూస్తుందని దేశవ్యాప్తంగా ఇటువంటి నల్ల చట్టాలను ఎస్డిపిఐ ఎల్లవేళలా ముందు ఉంటూ వ్యతిరేకిస్తుందని ఈ వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసేంతవరకు ఎస్ డి పి ఐ పోరాడుతుందని తెలియజేశారు.
జమీయతే ఇస్లామీ హింద్ నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం వెంటనే వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇందులో కలుగజేసుకొని ఈ వక్ఫ్ సవరణ బిల్లుకు వారి ఎంపీలతో వ్యతిరేకంగా ఓటు వేయించి ముస్లింల మన్ననలు పొందాలని కాంక్షించారు.
అసెంబ్లీ కార్యదర్శి కరిముల్లా మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వం గత 15 సంవత్సరాలుగా అభివృద్ధి అజెండాను పక్కనపెట్టి మతతత్వ జెండాను అమలు చేస్తుందని దీన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారత పౌరునిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సలాం మూలాన జిల్లా నాయకులు అబ్దుల్ కలాం హనీఫ్ మజీద్ ఖాన్ మరియు ఎస్డిపిఐ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జాబ్ మేళా ను ప్రారంభించిన టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14: గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని టిడిపి రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ , బొమ్మల సత్రం నందు నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 5 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని 104 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . అందులో 52 మంది ఉద్యోగ అర్హత సాధించారన్నారు. అలాగే నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ గారు సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.శశికళ, ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న, 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతీ ప్రసాద్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి , అయ్యలూరు త్రిలింగేశ్వర్ రెడ్డి , షేక్ మున్న మరియు ఎస్ఈఈడిఏపి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను అభినందించిన షేక్షావలి రెడ్డి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి14: నంద్యాల పట్టణం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న క్రీడాకారులు కిరణ్, మల్లికార్జున, జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ద్వితీయ స్థానాన్ని పొంది సిల్వర్ మెడల్ ప్రశంస పత్రాలు సాధించినటువంటి నంద్యాల జిల్లా క్రీడాకారులను జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ షేక్షావలి రెడ్డి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి బాబు అభినందించారు. నంద్యాల జిల్లా బాల్ బ్యాట్మెంటల్ అసోసియేషన్ చైర్మన్ షేక్షావలి రెడ్డి జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉందని క్రీడలతోనే మెరుగైన ఆరోగ్యం తోపాటు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడాకారులకు తగిన సూచనలు ఇచ్చి నంద్యాల జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ చైర్మన్ షేక్షావలి రెడ్డి క్రీడాకారులను అభినందించారు.

## కేజీబీవీ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో..!

**-10వ తరగతి విద్యార్థినులపై శ్రద్ధ పెట్టండి.**

**-కేజీబీవీ ఉపాధ్యాయినులకు పలు సూచనలు చేసిన డీఈవో.**





ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 14: మహానంది మండలం తిమ్మాపురం కేజీబీవీని నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి పి. జనార్దన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం ఉదయం 7:30 కే కేజీబీవీ వసతిగృహాన్ని పరిశీలించారు. విద్యార్థులు తీసుకునే రాగి జావా , అల్పాహారం గురించి ఆరా తీశారు. విద్యార్థినులతో పాటు అక్కడే ఆయన అల్పాహారం తీసుకున్నారు. వంటగది శుభ్రతను పరిశీలించారు.. పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ పరిశీలించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు.. ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యాశాఖ విడుదల చేసిన 100 రోజుల ప్రణాళికను క్రమం తప్పకుండా పాటించాలని కోరారు.. డీఈఓ ఆకస్మిక తనిఖీలో పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు మహానంది మండల విద్యాధికారి రామసుబ్బయ్య తెలిపారు.అలాగే మండలంలోని అన్ని పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణత పెంచడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం.



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి14: మహానంది మండలం గాజులపల్లె సబ్ స్టేషన్లో 33కేవీ పనుల్లో భాగంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గాజులపల్లె సబ్ స్టేషన్ కింద రైతులకు, రాత్రి 12 గంటల నుంచి ఉదయం 9గంటల వరకు త్రీఫేస్ కరెంటు ఉంటుందన్నారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

శనివారం15 ఫిబ్రవరి 2025

# 22 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ.



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 14: మహానంది గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఆర్. వెంకటరమణ ఆదేశాల మేరకు, జిల్లా అందత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం జిల్లా అందత్వ నివారణ సంఘం కంటి వైద్యాధికారి జి. కృష్ణమోహన్ రెడ్డి దృష్టిలోపం గల 22 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను సరఫరా చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నంద్యాల జిల్లా వ్యాప్తంగా 1,68, 996 పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, వారిలో 21,969 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు నిర్ధారించి, వారిలో 3,961 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి, వారికి ఉచితంగా కంటి అద్దాలు సరఫరా చేయడం జరిగిందన్నారు.కంటి దృష్టిలోపాలు నివారించాలంటే, విద్యార్థులు 25 నుంచి 30 సెంటీమీటర్ల దూరంలో మంచి వెలుతురులో, పుస్తకాలను చదువుకోవాలన్నారు. విద్యార్థులు టీవీలు,ల్యాప్ టాప్,ఆండ్రాయిడ్ సెల్ ఫోన్స్ ,ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ లను ఎక్కువ సమయం ఉపయోగించరాదని, దీనివలన కంటిలో ఒత్తిడి పెరిగి దృష్టి సమస్యల ఏర్పడతాయని తెలిపారు. గాజుల పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ . ఎం.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులలో కంటి సమస్యలు నివారించాలంటే, ఆకుపచ్చని ఆకుకూరలు, కూరగాయలు, పోషకాహార విలువలు కలిగిన పదార్థాలను ఆహారంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవణమ్మ, టిడిపి నేతలు గంగవరపు శశికళ కొండారెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి,సిహెచ్ఓ నాగమల్లేశ్వరి ,ఎం పి హెచ్ ఎస్ లక్ష్మీదేవి, ఏఎన్ఎం దుర్గాదేవి, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా దామోదర్ సంజీవయ్య జయంతి వేడుకలు.

**-పేద దళిత వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఫిబ్రవరి 14:
నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు ఆధ్వర్యంలో దామోదర్ సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమన్నారు. దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14వ తేదీన కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలోని పెద్దపాడులో జన్మించారని, దామోదరం సంజీవయ్య చదువుతోపాటు సాహిత్య, సాంస్కృతిక రంగాలలోనూ రాణించారన్నారు. రాష్ట్ర మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించారని కొనియాడారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టడానికి, ప్రజల ఇబ్బందులు తొలగించడానికి ఏ.సి.బి. వ్యవస్థను దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీ లో స్థాపించారన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలందిస్తూ ప్రజాహిత పాలన కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని వివరించారు. ప్రజా సంక్షేమం అమలులో అందరి మన్ననలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్ మంజునాథ్ సిబ్బంది పాల్గొన్నారు

# పాఠశాలల అభివృద్ధి కొరకు రివ్యూ మీటింగ్ నిర్వహించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 14:
నంద్యాల స్థానిక కల్పనా సెంటర్ మంత్రి ఫరూక్ గారి స్వగృహం నందు పాఠశాలల అభివృద్ధి కొరకు ఏర్పాటుచేసిన రివ్యూ మీటింగ్ లో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ విద్యాశాఖ అధికారులకు తగిన సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఐన సందర్భంగా విద్యాశాఖ అధికారులకు నంద్యాలలో ప్రభుత్వ జవహర్ నవోదయ స్కూల్ ను , కేంద్రీయ విద్యాలయమును , జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ ని ఏర్పాటు చేయడానికి ప్రపోజల్స్ తయారు చేయాలని తెలియజేశారు. వాటిని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి దృష్టికి తీసుకొని వెళ్లి జిల్లాకు మంజూరు అయ్యేలా చేస్తానని తెలిపారు. అదేవిధంగా నంద్యాల పలు ఏరియాలలో పెండింగ్లో ఉన్న పనులకు ప్రపోజల్స్ పంపించడం జరిగిందని అవి వచ్చిన వెంటనే ఆ పనులను పూర్తి చేస్తామని తెలియజేశారు అలాగే గోస్పాడు మండలం నంద్యాల మండలం లలో కూడా కొన్ని స్కూళ్లలో అభివృద్ధి పనులు చేయడానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని తెలియజేశారు అలాగే అక్కడ ఉన్నటువంటి పెండింగ్ పనులను కూడా పూర్తి చేయడానికి ప్రపోజల్స్ ని విద్యాశాఖ కి పంపించడం జరిగిందని అనుమతులు వచ్చిన వెంటనే పనులను పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి ఫరూక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ప్రేమంత్ కుమార్, అస్మద్దీన్ , బ్రహ్మం నాయక్, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ప్రత్యేక ఏర్పాట్లకు చర్యలు.!

**-విద్యుత్, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, భద్రత ఏర్పాట్లపై మార్గదర్శకాలు.**

**-రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 14:
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నెల రోజులపాటు ఉపవాస దీక్షలకు, ప్రార్థనలకు సంబంధించి మసీదులు, ఈద్గాలు, తదితర ముస్లిం ప్రార్థన మందిరాల వద్ద ప్రత్యేకమైన ఏర్పాట్లకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. అమరావతిలో శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులకు,వక్ఫ్ బోర్డు, అన్ని ప్రభుత్వ శాఖల విభాగాల అధిపతులకు జారీ చేయబడిన మార్గదర్శకాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రంజాన్ మాసంలో ప్రభుత్వం నిర్ణయించిన మేరకు మార్చి 2వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం ఒక గంట ముందుగానే మతపరమైన ఆచారాలను నిర్వహించుకోవడం కోసం బయటకు వెళ్లేందుకు సడలింపు ఉత్తర్వును అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యం, భద్రతా చర్యలలో భాగంగా పురపాలక శాఖ, పంచాయతీరాజ్ శాఖ విభాగాలు సంయుక్తంగా ఆరోగ్య జాగ్రత్తలు అమలు చేయాలని, పారిశుద్ధ్యం, భద్రతా ప్రమాణాలు పాటించాలని మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. మసీదులు, ఈద్గాలు, ముస్లింలు నివసించే ప్రాంతాలలో నిరంతరాయంగా మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా ఉండేటట్టుగా క్షేత్రస్థాయిలో పగడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు. రంజాన్ సందర్భంగా నెల రోజుల వ్యవధిలో జరిగే శుభరాత్రులు, సహేరీ సమయాలలో దుకాణాలు, కూరగాయల మార్కెట్లు, హోటళ్లను తెరిచి ఉంచేందుకు అనువుగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడం కోసం పోలీస్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. జిల్లాల స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ఏర్పాట్ల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేసేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మసీదులో ఏర్పాట్లకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని మార్గదర్శకాలను ప్రభుత్వం తరఫున పంపించడం జరిగిందని, రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిమ్ సమాజానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి ఫరూక్ తెలిపారు.

# అంగన్వాడీల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ధర్నాను జయప్రదం చేయండి.



ఆంధ్ర ప్రగతి డోన్ ఫిబ్రవరి 14:
అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని,గ్రాట్యుటీ అమలు చేయాలని,మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లు గా మార్చాలని తదితర అంగన్వాడీల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 17న ఐసిడిఎస్ కార్యాలయాల దగ్గర జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షేభారాణి,సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,అంగన్వాడి యూనియన్ నాయకురాలు సులోచన అంగన్వాడి వర్కర్లకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నందు సిడిపిఓ శంషాద్ బేగం కి వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో పేదగర్భిణీలు,బాలింతలు,చిన్నపిల్లలకు అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు,మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లు నడుపుతున్నారని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, అంగన్వాడీల వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించామని సమ్మె ముగింపు సందర్భంగా 2024 జూలైలో వేతనాలు పెంచుతామని,ఇతర సమస్యలు పరిష్కరిస్తామని మినిట్స్ రూపంలో ప్రభుత్వం హామీ ఇచ్చిందని అయితే నేటి వరకు సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఇప్పటికైనా సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఫిబ్రవరి 17న రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టు ఆఫీసుల వద్ద ధర్నాలకు రాష్ట్ర కమిటీ పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,గ్రాట్యుటీ అమలు చేయాలని,రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలని,హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్ లైన్స్ రూపొందించి అమలు చేయాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తింప చేయాలని,సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలని,సర్వీస్ లో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార కర్చులకు 20,000 వేల రూపాయలు,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,పెండింగ్ లో ఉన్న సెంటర్ అద్దెలు,టిఏ బిల్లులు వెంటనే చెల్లించాలని,అన్ని యాప్ లను కలిపి ఒకే యాప్ గా మార్పు చేయాలని, పెండింగ్ లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, మెనూ ఛార్జీలు పెంచాలని, ఉచితంగా ప్రభుత్వమే గ్యాస్ ను సరఫరా చేయాలని,వేతనంతో కూడిన మెడికల్ లీవులు కనీసం మూడు నెలలు ఇవ్వాలని,ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలని పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని,5 సంవత్సరాలలోపు పిల్లలు అందరూ అంగన్వాడీ సెంటర్లలో ఉండాలని జీవో విడుదల చేయాలని,ఫ్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పై సమస్యలు అన్నింటినీ వెంటనే పరిష్కారం చేయాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బి.విజయలక్ష్మి,ఎం.సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్యంగా వెలుగొందిన మహానుభావుడు

## నేడు సంత్ సేవాలాల్ జయంతి

అనంతపురం,ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:భారతగడ్డపై పలు సందర్భాల్లో కారణ జన్ములు అనేకులు జన్మించారు. అలాంటి వారిలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఒకరు. సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా నిలిచాడు.

1739 ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా రాంజీనాయక్ తండాలో భీమా నాయక్, ధర్మిణి భాయి దంపతులకు జన్మించాడు. చిన్నతనం నుంచే ఆయనలో సేవాగుణం ఉండేది. ఆవులు కాయడానికి వెళ్ళేటప్పుడు తల్లి కట్టియిచ్చిన సద్దిని తాను తినకుండా ఆకలితో ఉన్నవాళ్లకు పెట్టేసేవాడు. తాను బంకమట్టితో రొట్టెలు చేసుకొని తినేవాడు. ఈ వింత ప్రవర్తన తల్లిదండ్రులకు, తండాలోని జనాలకు ఆశ్చర్యం కలిగించేది.

జాతర్ల సమయంలో జంతుబలిని ఒప్పుకునేవాడు కాదు. 'ఒకవేళ అమ్మవారికి బలి ఇష్టమైతే నేనే బలై పోతాను' అని సేవాలాల్ అమ్మవారి కాళ్ల దగ్గర తన తలను ఉంచుతాడు. 'నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇవ్వమ'ని ప్రార్థిస్తాడు. అమ్మవారు కరుణిస్తుంది. 'నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు. అతని నాయకత్వంలో ప్రయాణించండి' అని జగదాంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి

నుంచి జగదాంబ మాతనే తన గురువుగా స్వీకరించాడు. ఆయన లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చాడు. 10 కోట్ల లంబాడా ప్రజలు ఎక్కడైనా ఒకే రకంగా నేడు మాట్లాడుకోగలుగుతున్నారంటే అది ఆచన చలవే అని చెప్పక తప్పదు. స్థిర నివాసం లేకున్నా తమ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో బంజారాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారు. 'సాతీ భవానీ పూజా విధానాలు ఆచరించే బంజారాల జాతికి ఆయనే దార్శనికుడు. రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు బంజారాలు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం

సాగించేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం



పాలకుల మత ప్రచారంతో బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురయ్యింది. అలాంటి పరిస్థితులలో బంజారాలను మంచిమార్గంలో నడిపించడానికి సేవాలాల్ అవతరించారు. ఆయన బోధనల ద్వారా బంజారాజాతి నడుచుకుంది.

సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీరిలో 'పెరిఫర్' ఒకటి. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి. అహింస మహా పాపమని, మద్యం , ధూమపానం శాపమని హితవు పలికాడు. ఒకప్పుడు హైదరాబాదులో మశూచి వ్యాధి ప్రబలింది. సంత్ సేవాలాల్ మహారాజ్ ఉన్న బంజారా హిల్స్ ప్రాంతానికి మాత్రం ఆ వ్యాధి సోకలేదు. ఆయన మహిమను గుర్తించిన రాజు.. సేవాలాల్ ఆశీస్సులతో ఆ వ్యాధిని నిర్మూలించాడని చరిత్ర తెలుపుతోంది. సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ శ్రీ సేవాలాల్. మనిషి మనీషిగా ఎలా ఎదగాలో నేర్పినవాడు. ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరూ ఆచరించాలి. మహారాష్ట్రలోని పౌరాగఢ్ లో తుది శ్వాస విడిచారు. ఆయన జయంతి, వర్ధంతులను ఏటా అక్కడ ఘనంగా నిర్వహిస్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోంది. లంబాడీలు, బంజారాలు, సుగాలీలు, గ్వార్ భాయ్ అని పిలవబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా గోర్ బంజారాలుగా పేరుపొందారు. మధ్య యుగంలో మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా పృథ్వీరాజ్ చౌహాన్ పక్షాన పోరాడిన వీరోచిత చరిత్ర బంజారాల సొంతం. దక్కన్ పీఠభూమిలో లంబాడీలు కాకతీయుల కంటే ముందే ఉన్నారని, సంచార జాతివారైనా వీరు రజాకార్లతో పోరాడారు. బంజారాలు ఎవరికీ హాని తలపెట్టేవారు కాదని, సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీకలనీ చరిత్ర ద్వారా తెలుస్తుంది.

# క్రీడాంధ్రప్రదేశ్‌గా ఎపి అభివృద్ధి

**క్రీడా స్టేడియాలకు నిధులు ఇవ్వాలి**

**రాయచోటిలో క్రీడా స్టేడియంకు నిధులు ఇవ్వండి**

**కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయకు మంత్రి రాంప్రసాద్ వినతి**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:: సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యం లో క్రీడాంధ్రప్రదేశ్ సాకారం దిశగా అడుగులు పడుతున్నాయని డిల్లీ పర్యటనలో రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. కేంద్ర కార్మిక ఉపాధి క్రీడ యువజన సర్వీసుల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి భేటీ అయ్యారు. ఏప్రిల్ నెలలో ఏపిలో పర్యటించనున్న కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ రాష్ట్రంలో ఇ–స్పోర్ట్స్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి మద్దతు కోరినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని నగరాలలో క్రీడ మౌలిక సదుపాయాల నిర్మాణానికి రూ 280.9 కోట్ల రూపాయలు కేటాయించాలని కేంద్రానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి విన్నవించారు. రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి రూ 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు సహకారం అందించాలని మంత్రి ప్రతిపాదన చేశారు. రాయచోటిలో జిల్లా స్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరిన మంత్రి, రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణానికి మంత్రి ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో క్రీడాంధ్రప్రదేశ్ సాకారం దిశగా అడుగులు వేస్తున్నామని, ఇప్పటికే అత్యుత్తమ నూతన క్రీడా పాలసీ, క్రీడా యాప్ ఆవిష్కరణ వంటి అంశాలు కూటమి ప్రభుత్వం హయంలో జరిగాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. యువతకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో క్రీడా సముదాయం ఏర్పాటు ద్వారా, 'మల్టీపర్పస్ హాల్, అథ్లెటిక్స్ ట్రాక్, ఫుట్‌బాల్ ఫీల్డ్, స్విమ్మింగ్ పూల్' వంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని. ఈ మౌలిక సదుపాయాలు కేవలం క్రీడా ప్రతిభను ప్రోత్సహించడమే కాకుండా, యువత అభివృద్ధి సమాజంతో అనుసంధానం చేస్తూ అవకాశాలను అందిస్తాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా పట్టణాలు/నగరాలలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాలు లేవని, కొన్ని ప్రతిపాదనలు సమర్పించారు. రాష్ట్రంలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాల స్థాపన కోసం ప్రతిపాదన బ్జడెట్ ను మంజూరు చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో అన్ని నగరాలలో క్రీడ మౌలిక సదుపాయాల నిర్మాణానికి 280.9 కోట్ల రూపాయల బ్జడెట్ కేటాయించాలని, రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు కు సహకారం అందించాలని, రాయచోటిలో జిల్లా స్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రాన్ని ఏర్పాటుకు చేసి రాయచోటి లో క్రీడా సముదాయ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ఆంధ్రప్రదేశ్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, ఏప్రిల్ నెలలో ఏపీలో పర్యటించనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు సహకారం అందించాలని, రాయచోటిలో రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రాన్ని ఏర్పాటుకు చేసి రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని ప్రత్యేకంగా కోరారు. దేశంలోనే ఇ–స్పోర్ట్స్‌కు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్‌లో ఇ–స్పోర్ట్స్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుండి సహాయాన్ని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు.– రాష్ట్రంలో స్థిరమైన ఇ –స్పోర్ట్స్ వ్యవస్థను నెలకొల్పడానికి రాబోయే నాలుగు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి ?255 కోట్లు ఆర్థిక సహాయం అందించాలని మంత్రి కోరారు. తద్వారా దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ఇ–స్పోర్ట్స్‌కు కేంద్రంగా చేయాలనే లక్ష్యంగా పని చేయడానికి వెసులుబాటు ఉంటుందని తెలిపారు.– క్రీడల జాబితాలో ఇ–స్పోర్ట్స్ చేర్చబడిందని, ఇ స్పోర్ట్స్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలు అందుతున్నాయని తెలిపారు.

# తులసికి చుక్కెదురు ! బెయిల్ పిటీషన్‌ను కొట్టివేసిన ఏపీ హైకోర్టు

ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:

ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడిగా ఉన్న కామేపల్లి తులసిబాబుకు చుక్కెదురైంది. తులసిబాబు బెయిల్ పిటీషన్ ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఈ కేసులో కీలక నిందితులు అరెస్ట్ కావాల్సి ఉండడంతో బెయిల్ ఇవ్వలేమని హైకోర్టు తేల్చి చెప్పింది. తనకు బెయిల్ ఇవ్వాలని 20రోజుల కిందట తులసిబాబు జిల్లా కోర్టులో కాకుండా హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఇందులో అప్పటి ఇంటిలిజెన్స్ బాస్ పీఎస్ఆర్ ఆంజనేయులుతో పాటు అప్పటి సీఐడీ డీజీ పీవీ సునీల్ కుమార్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కూడా నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన



విజయ్ పాల్ కు మాత్రం జిల్లా కోర్టు ఇటీవల బెయిల్ మంజూరు చేసింది. అంతకు ముందు విజయ్ పాల్ దాఖలు చేసిన బెయిల్ పిటీషన్లను జిల్లా కోర్టు, హైకోర్టు, సుప్రీంకోర్టులు డిస్మిస్ చేయడం జరిగింది. మళ్ళీ జిల్లా కోర్టులో విజయ్ పాల్ బెయిల్ పిటీషన్ వేయగా దాదాపు 2 నెలల తర్వాత విజయ్ పాల్ కు బెయిల్ మంజూరైంది. కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక నిందితుడిగా ఉన్న తులసిబాబును ఒంగోలు పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పటి వరకు 2 సార్లు ఆయనను ఒంగోలు ఎస్పీ విచారణ జరిపారు. ఈ విచారణలో తులసిబాబు ఎటువంటి సహకారం అందించలేదని, అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేదని పోలీసులు పిటీషన్ దాఖలు చేశారు. 4రోజుల కిందటే తులసిబాబు బెయిల్ పిటీషన్ పై వాదనలు ముగియగా, శుక్రవారం ఆ పిటీషన్ ను డిస్మిస్ చేస్తూ హైకోర్టు తీర్పునివ్వడం జరిగింది.

# ప్రజల భద్రతకు భరోసా

**దొంగల ఆటకట్టించేందుకు ...**

**ఆధునిక సాంకేతికతో పోలీసింగ్**

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత.**

**నేరస్తులు, అనుమానితుల వేలిముద్రలను వేగంగా ఖచ్చితత్వంగా సేకరిస్తాం.**

**డిజిటల్ వేలిముద్రలతో నిందితులను సులభంగా కనిపెట్టేస్తాం.**

**కర్నూలు** ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:
సీఐడీలోని ఫింగర్ ప్రింట్స్ బ్యూరో విభాగం నుండి వచ్చిన 5 ఫింగర్ ఫ్రింట్ లైవ్ స్కానర్స్ ను, 8 మొబైల్ సెక్యూరిటి చెక్ డివైజ్ పరికరాలను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పరిశీలించారు. ఈ సంధర్బంగా పలు పోలీసు స్టేషన్ పోలీసు అధికారులకు , సిబ్బందికి వాటి వినియోగం పై ఫింగర్ ఫ్రింట్ పోలీసు అధికారులతో కలిసి పలు సూచనలు చేశారు. ఈ పరికరాల వినియోగం పై అవగాహన కల్పించి అందజేశారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దొంగల ఆటకట్టించేందుకు , నేరాల కట్టడికి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామన్నారు.
ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ల పోలీసులు వినియోగించే విధంగా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం తో నేరస్తులు, అనుమానితుల వేలిముద్రలను వేగంగా ఖచ్చితత్వం సేకరిస్తామన్నారు. డిజిటల్ గా వేలిముద్రలను భద్రత పరుస్తామన్నారు. .విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రాత్రి వేళల్లో, పగటి వేళల్లో జాతరలు, ఉత్సవాలు, బందోబస్తులలో , అనుమానిత ప్రాంతాలలో, గస్తీ విధులలో అనుమానితులను ఆరా తీసి , నేరస్తుల ను గుర్తించేందుకు ఈ సాంకేతికతను వినియోగిస్తారన్నారు.
నేర పరిశోధనకు అనువుగా లైవ్‌స్కానర్ వంటి పరికరాలు అందుబాటులోకి వచ్చాయన్నారు.
ఇది వరకే దొంగతనాలకు పాల్పడిన వారి నేరాల వివరాలు, ఫోటోలు, వేలి ముద్రలు ఇప్పటికే సాఫ్ట్ వేర్‌లో పొందుపర్చారన్నారు. వీరు భవిష్యత్తులో ఎక్కడైనా ఎలాంటి నేరానికి పాల్పడినా వేలిముద్రల సాయంతో వెంటనే దొరికిపోయే అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా నేరం జరగగానే కొత్తగా పట్టుబడిన నేరస్థుల వివరాలను, అక్కడ సేకరించిన వేలిముద్రలను ఎప్పటికప్పుడు సెంట్రల్ సర్వర్‌కు అనుసంధానం చేస్తారన్నారు .ప్రస్తుతం వేల మంది



వేలిముద్రల్లో నిందితుల వేలిముద్రలను సరిపోల్చుకోవడం నిముషాల వ్యవధిలోనే పూర్తవుతోందన్నారు.
అనుమానితులను ఆరా తీయడంలో , విధుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించవద్దని పోలీసు అధికారులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులల్లో నేరస్తులు కొత్త పద్ధతుల్లో చోరీలకు పాల్పడుతున్నారన్నారు.
నేరాల కట్టడికి ఆధునిక సాంకేతిక విధానం మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. నేర నియంత్రణ పై పటిష్ట నిఘా ఉంచి, ప్రజల భద్రతకు భరోస్తా కల్పిస్తామని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజో మూర్తి, ఫింగర్ ప్రింట్ సిఐ పవన్ కుమార్ రెడ్డి, పత్తికొండ సిఐ జయన్న, ఎమ్మిగనూరు పట్టణ సిఐ శ్రీనివాసులు, ఆలూరు సిఐ వెంకటాచలపతి తదితరులు పాల్గొన్నారు.

# మినీ లారీ యూనియన్ కార్యాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రత అవగాహన సదస్సు

## :- ఆర్టీవో భరత్ చవాన్

**కర్నూలు** ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:
కర్నూలు నగరం కోడుమూరు రోడ్ లోని మినీ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ కార్యాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ పర్యవేక్షణలో, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, రవీంద్ర కుమార్, ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా 6 చక్రాల లారీ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ, మినీ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బ్రహ్మండం గౌడ్ హాజరయ్యాడు, అనంతరం ఆర్టీవో భరత్ చావన్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై లారీ మరియు మినీ లారీ వాహనాదారులకు, డ్రైవర్ల కు సూచనలను తెలియజేశారు. లారీ యజమానులకు డ్రైవర్లకు మరియు ఇతర వాహనాదారులకు రోడ్డు భద్రత పై అవగాహన గూర్చి తెలియజేస్తూ, లారీ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమానికి హెల్మెట్ ధరించి వచ్చిన వారికి ఆర్టీవో బహుమతులు ఇచ్చారు. డ్రైవర్ అనే పదానికి అర్థాన్ని వివరిస్తూ డి, అంటే డిస్టిన్ ( క్రమశిక్షణ ) ఆర్ అంటే రెస్పెక్ట్ ( గౌరవం ) ఐ అంటే ఇంటలిజెంట్, (తెలివైన ) వి అంటే విజన్ ( దృష్టి ) ఈ అంటే ఎఫిషియన్సీ ( సమర్థత ) ఆర్ అంటే రెస్పాన్సిబిలిటీ ( బాధ్యత ) అని డ్రైవర్ పదానికి చక్కగా వివరించారు. ప్రమాదాలపై నూతనంగా క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయం, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు లక్ష




రూపాయల చొప్పున ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని ఆర్టీవో తెలిపారు. డ్రైవర్లు భార్యా పిల్లలన్ని కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని కుటుంబాన్ని గుర్తు చేసుకుంటూ వాహనాలు జాగ్రత్తగా నడపాలన్నారు, ముఖ్యంగా డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు, మద్యం సేవించినప్పుడు డ్రైవర్లు వాహనం ఎక్కకూడదని డ్రైవర్లకు ఆర్టీవో తెలియజేశారు. భారీ వాహనాలను డ్రైవర్లు హైవే రోడ్డుపై నిలపరాదని తెలిపారు. భారీ వాహనాలకు కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే నిలుపుకోవాలని ఆయన అన్నారు. హైవేపై భారీ వాహనాల వెనుక వస్తున్న చిన్న వాహనాదారులు ఆరన్ కొట్టినప్పుడు వారికి సైడ్ ఇవ్వాలని డ్రైవర్లకు తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ నాగరాజ నాయక్ మాట్లాడుతూ ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 2023, 24 లోనే 18, వేల మందికి యాక్సిడెంట్ జరిగాయి, చాలామంది ఆక్సిడెంట్ బారినపడ్డారు దీంట్లో 8 వేల మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. కర్నూలు జిల్లాలోనే 20, వేల మంది ప్రాణాలు కోల్పోయారు. కర్నూలు జిల్లాలో మూడు రకాల రోడ్లు ఉంటాయి అవి ఏమిటంటే నేషనల్ హైవే స్టేట్ హైవే గ్రామీణ రోడ్లు ఉంటాయి, ఆక్సిడెంట్ అంటే ఒకటి రోడ్డు రెండు వాహనము మూడు మనుషులు, యాక్సిడెంట్ డ్రైవర్ పైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి




తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు. అతివేగం రేష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు. ముఖ్యంగా వాహనదారులు, డ్రైవర్లు, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్, ఇన్సూరెన్స్, పర్మిట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పనిసరిగా వాహంలో ఉంచుకొని వాహనాలు నడపాలని ఇన్స్పెక్టర్లు తెలియజేశారు. అనంతరం వాహనదారులు మరియు డ్రైవర్లతో రహదారి భద్రత 0నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మినీ లారీ మరియు సిక్స్ వీలర్ లారీ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ, బ్రహ్మండగౌడ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బాబు కిషోర్,, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ విజయ భాస్కర్ చలపతి మరియు హొంగార్డులు, లారీ అసోసియేషన్ నాయకులు లారీ యజమానులు, మరియు లారీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.


# దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం



**కర్నూలు** ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి: దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయమైనవని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జీ.వి. క్రిష్ణ అన్నారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా, నగరపాలక కార్యాలయం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఎస్ఈ రాజశేఖర్, ఆరోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, గణాంకాల అధికారి చుండి ప్రసాద్, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసేంత వరకు పోరాటం ఆగదు

## : ప్రజా పరిరక్షణ సమితి




**కర్నూలు ప్రతినిధి**
ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:
కర్నూలు నాలుగో తరగతి ఉద్యోగుల సోసైటి మాజీ అధ్యక్షులు చేసిన అవినీతి అక్రమాలు సరిచేసేంత వరకు పోరాటం ఆపమని సోసైటి సభ్యులు, ప్రజాపరిరక్షణ సమితి నాయకులు తెలిపారు. నాలుగో తరగతి విశ్రాంత ఉద్యోగులు మీడియా సమావేశం నిర్వహించారు. సోసైటిలో అక్రమాలకు పాల్పడి ప్లాట్ లను అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన వారు ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని వారు తెలిపారు. తప్పుడు రిజిస్ట్రేషన్లు జరిగినందుకే ఉన్నతాధికారులు సోసైటిలో అక్రమాలు జరిగాయని నివేదికలు ఇచ్చి కమీటీని రద్దు చేసినట్లు వారు తెలిపారు. మాజీ అధ్యక్షుల అక్రమాలను ముఖ్యమంత్రి దృష్టికి సైతం వెళ్లడంతో సమగ్ర నివేదికలు సమర్పించాలని సీయంఓ కార్యాలయం కోరిందని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు డేవిడ్ తెలిపారు. కొందరు మాజీ అధ్యక్షులు వారి సొంత కుటుంబ సభ్యులకు ప్లాట్ లను రిజిస్ట్రేషన్ చేయించడం వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. భాదితుల కోసం పోరాటం చేస్తున్న తనపై తప్పుడు ఆరోపనలు చేయడం సరికాదన్నారు. అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసి, నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగి తప్పు చేసిన వారికి శిక్ష పడేంత వరకు తమ పోరాటం ఆగదని వారు తెలిపారు.

# బర్డ్ ఫ్లూపై ప్రజలు ఆందోళన చెందవద్దు- రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**.బర్డ్ ఫ్లూ వ్యాధి నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.**

**కర్నూలు** ఫ్రిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:
బర్డ్ ఫ్లూ వ్యాధిపై ప్రజలు ఆందోళన చెందొద్దని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూల్లో బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాపించిన విషయం తెలిసిన వెంటనే మంత్రి టి.జి భరత్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాధిని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు. బర్డ్ ఫ్లూతో చనిపోయిన వాటిని సక్రమంగా పూడ్చిపెట్టాలన్నారు. వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని మంత్రి చెప్పారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని చెప్పారు. ఇక ప్రజలు సైతం బర్డ్ ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు.



# అమరావతి కోసం బ్రాండ్ అంబాసిడర్లు

## నియమనిబంధనలు విడుదల చేసిన ప్రభుత్వం

అమరావతి,ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఎలివేట్ చేయడానికి అవసరమైన బ్రాండ్ అంబాసిడర్లను వివిధ దశల్లో నియమించాలని నిర్ణయించినట్లు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ఎస్.సురేష్ కుమార్ వెల్లడించారు. అమరావతి రాజధానికి బ్రాండ్ అంబాసిడర్లను ఎంగేజ్ చేసుకొనేందుకు సంబంధించిన నియమ నిబంధనలను శుక్రవారం ఆయన అమరావతిలో విడుదల చేశారు. అందుకు సంబంధించిన జీవో 107ను జారీ చేశారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. ఏపీ సీఆర్డీయే ఇచ్చిన ప్రపోజల్స్‌ను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. బ్రాండ్ అంబాసిడర్ల నియామకానికి ప్రపంచంలో అత్యధిక ఫోకస్ కలిగి ఉండడంతో పాటు అభివృద్ధి, కొత్తదనం తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకొని వెల్లడిస్తామన్నారు. బ్రాండ్ అంబాసిడర్లు.. గొప్ప కమిట్‌మెంట్‌తోపాటు రాజధాని ప్రాంతంలో స్థానికులతో కలిసి పని చేయాలని చెప్పారు. అమరావతి బ్రాండ్ అంబాసిడర్లుగా నామినేషన్లను సిఎం చంద్రబాబు నాయుడు, సిఎం కార్యాలయం ద్వారా ఎంపిక జరుగుతోందని వివరించారు. అయితే అమరావతికి అంబాసిడర్‌గా ఎంపికైన వారికి ఏడాది పాటు టర్మ్‌గా నిర్ణయించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా.. ఏపీసీఆర్డీఏ, అమరావతిల ఇమేజ్‌ను పెంచేలా బ్రాండ్ అంబాసిడర్ల పాత్ర ఉండాలని అభిప్రాయపడ్డారు. అలాగే అమరావతిని ప్రపంచ స్థాయి రాజధాని నగరంగా ఫోకస్ చేయడంతోపాటు అమరావతి



ప్రాజెక్టు ఏపీ ఆర్థిక, ప్రాంతీయ, పరిపాలనా వృద్ధి ఎలా ఉపయోగపడనుందో వివరించాలన్నారు. అమరావతిని ప్రణాళికా బద్ధమైన నగరంగా స్మార్ట్ సిటీ ప్రిన్సిపల్స్‌కు అనుగుణంగా రూపొందించేలా చేయాలని పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు వచ్చేలా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. కాన్ఫరెన్సుల్లో పాల్గొనడంతోపాటు, సెమినార్లు, వర్కషాప్‌లతో అమరావతి అభివృద్ధికి దోహదపడడమే కాకుండా.. పెట్టుబడుదారులు, స్థానికులతో సైతం మాట్లాడాల్సి ఉంటుందన్నారు. విద్యాసంస్థలు, సాంస్కృతిక సంస్థలు, స్థానిక నాయకులను అమరావతి అభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ప్రోత్సహించడం చేయాల్సి ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అమరావతి ప్రాజెక్టు పట్ల పూర్తిస్థాయి నమ్మకాన్ని కలిగించాలన్నారు. అమరావతి విషయంలో ప్రకటనలకు విస్తృత ప్రచారం కల్పించడంతోపాటు తప్పుదారి పట్టించే వార్తలను సైతం ఖండించాల్సి ఉంటుందన్నారు. అమరావతి నిర్మాణంలో ప్రగతిని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రచారం కల్పించడం లాంటివి చేయాలన్నారు. సక్సెస్ స్టోరీలతోపాటు అవకాశాలు వంటి వాటిని అమరావతి అభివృద్ధిలో భాగస్వామ్యంగా తెలియ చేయాల్సి ఉందన్నారు. అమరావతి భాగస్వాములకు ఎప్పటికప్పుడు స్పష్టమయిన సమాచారం ఇవ్వడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ప్రైవేటు భాగస్వాములను కలుపుకు పోయేలా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. అలాగే బ్రాండ్ అంబాసిడర్లకు సీఆర్డీఏ అన్ని విధాలా సహకరిస్తుందని వివరించారు.

# వివరాలు సేకరించడం... రెక్కీతో చోరీ చేయడం

**ఎలక్ట్రానిక్ పరికరాల ఘరానా దొంగల పట్టివేత**

**రూ.2.5కోట్ల విలువైన ఐ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు**

విజయవాడ,ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:వాళ్లంతా చూడ్డానికి చిన్న చిన్న పనులు చేసుకునే రోజువారీ కూలీలే అయినా..దేశ వ్యాప్తంగా ఎక్కడ ఎలక్ట్రానిక్ వేర్‌హౌస్‌లు ఉన్నాయో వివరాలు సేకరిస్తారు. ముందుగా రెక్కీ నిర్వహించి.. ఎవరికీ దొరక్కుండా ఉండేందుకు పక్కా ప్లాన్‌తో దోపిడీ చేస్తారు. తాజాగా విజయవాడ నగరంలో సంచలనం రేపిన రూ. 2.5కోట్ల విలువైన ఐ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాల చోరీ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. విజయవాడ పోలీసులు ఏర్పాటు చేసిన సురక్ష పథకం నిందితులను పట్టించింది. వారి నుంచి రూ. 2.5కోట్ల విలువైన ఐ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.కేసు వివరాలను విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన డీప్ చంద్ ప్రజాపతి కార్ ట్రావెల్స్ నిర్వహిస్తున్నాడు. అతని స్నేహితులైన సునీల్ కుమార్, జయప్రకాష్‌లు విజయవాడలోని వేర్ హౌసింగ్‌లో ఐఫోన్లు చోరీ చేద్దామని చర్చించారు. ఈనెల 5న చోరీ చేసేందుకు విజయవాడకు చేరుకున్నారు. మొత్తం ఆరుగురు కలిసి దోపిడీ చేసేందుకు స్కెచ్ వేశారు. ముందుగా రెక్కీ నిర్వహించారు. మొదట గోడౌన్ రేకులు కట్ చేశారు. ఆ తర్వాత పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు సీసీ కెమెరా వైరును కట్ చేశారు. దర్జాగా రూ. 2.5కోట్ల విలువ చేసే సరుకును దోచేశారు. వేర్ హౌస్ యజమాని ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసిన పటమట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాల ద్వారా నిందితుల కారును గుర్తించి.. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కారు బిహార్‌లో ఉన్నట్లు గుర్తించి.. అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. బిహార్ పోలీసుల సాయంతో నిందితులను అరెస్ట్ చేశారు. రెండు గంటలు ఆలస్యమైతే నిందితులు సెల్ ఫోన్లను నేపాల్‌లో విక్రయించే వారని సీపీ రాజశేఖర బాబు తెలిపారు. రంజిత్ అనే వ్యక్తి నిందితులకు గోడౌన్ల వివరాలు అందిస్తారని పోలీసులు గుర్తించారు. విజయవాడ సిటీ పరిధిలో సురక్ష పథకంలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటంతో నిందితులను సులువుగా గుర్తించగలిగామని సీపీ తెలిపారు.

---

## 10కే రన్‌లో విద్యార్థులందరూ పాల్గొనాలి

### -ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి

గుడివాడ ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి: గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 16వ తేదీన జరిగే శ్రీపర్వతనేని జగన్మోహనరావు మెమోరియల్ 10కే రన్ లో పట్టణంలోని అన్ని పాఠశాలల, కళాశాలల విద్యార్థులందరూ పాల్గొనాలని స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం కమిటీ హాల్లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుడివాడను శుభ్రం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ ఈ రన్ ను ఒక వేదికగా తీసుకుంటున్నామన్నారు. దీన్ని ప్రపంచానికి తెలియజేద్దామని, ఇందు కోసం ప్రతిఒక్కరికీ స్టేడియం కమిటీ ఆహ్వానం పలుకుతోందన్నారు. లెట్ అన్ రన్ ఫర్ క్లీన్ అండ్ గ్రీన్ గుడివాడ అనే నినాదంతో చేపడుతున్న ఈ రన్ ను విజయవంతం చేయాలని యలవర్తి కోరారు. ఈ సమావేశంలో స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు కిలారపు రంగప్రసాద్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ పొట్లూరి వంశీకృష్ణ, వల్లభనేని లక్ష్మీ కృష్ణ వరప్రసాద్, అడుసుమిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎవరిపైనా ప్రభుత్వానికి కక్షసాధింపు లేదు

### మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి



ఒంగోలు,ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి: కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులు, కక్ష సాధింపులకు పాల్పడటం లేదని మంత్రి బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. ఒంగోలు కలెక్టరేట్ ఎదుట మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి వేడుకల్లో మంత్రి బాలవీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ... విచారణలో నిజమని నిర్ధారణ అయితేనే అరెస్టులు చేస్తున్నామని తెలిపారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా వైసీపీ నేత వల్లభనేని వంశీ దుశ్చర్యల గురించి మాట్లాడామని చెప్పుకొచ్చారు. పార్టీ కార్యాలయాలను కూడా వంశీ, వైసీపీ నేతలు తగులబెట్టారని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వ్యక్తిని కూడా కిడ్నాప్ చేసి తప్పుడు వాంగ్మూలాలు ఇప్పించారని మండిపడ్డారు. హామీలు ఇచ్చిన మేరకు ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా నాయకుల పరిస్థితి మారలేదని అన్నారు. రేపు కందుకూరులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని మంత్రి బాలవీరాంజనేయస్వామి తెలిపారు.

---

# జనాభాకు తగ్గట్లుగా వస్తూత్పత్తి ఏదీ ?

ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:

ద్రవ్యోల్బణం అరికట్టడానికి...దిగుమతులపై సుంకాలు తగ్గేలా చేయడానికి ముందుగా మన విదేశాంగ విధానం సమీక్షించుకోవాలి. దేశంలో వస్తూత్పత్తి పెరిగేలా చేఉకోవడంలో మనం చైనా నుంచి నేర్చుకోవాలి. వియత్నాం,క్యూబా, కొరియా లాంటి దేశాలు కూడా ప్రపంచంతో పోటీపడగలిగేలా వస్తూత్పత్తిలో ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికీ మనం ఎలక్ట్రానిక్ గూడ్స్ విషయంలో ప్రపంచ దేశాలపైనే ఆధారపడి ఉన్నాం. గూగుల్ సిఇవో, మైక్రోసాఫ్ట్ సిఇవోలు మనవారే ఉన్నా..ఈ రంగంలో మనం అంతగా రాణించడం లేదు. దేశీయంగా మన ఉత్పత్తులను పెంచుకుని మనం సుంకాలు విధించే స్థితిలో ఉంటే..అవి ప్రపంచ దేశాలకు అవసరమైతే మన డిమాండ్ పెరుగుతుంది. మేకిన్ ఇండియా, ఓకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. దేశంలో మానవవనరులు విపరీతంగా ఉన్నాయి. జనాభా 140 కోట్లు దాటి చైనాను మించి పోయాం. చైనా లాగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మనం ముందుకు పోవాలి. అందుకు అనుగుణంగా నిర్ణయాలు, ప్రోత్సాహకాలు అసవరం. మనదగ్గర పండే పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు, ఎగుమతులు చేసుకునేలా సరళీకరణ విధానాలు రావాలి. అప్పుడే బియ్యం, మిర్చి, పత్తి వంటివి ఎగుమతి కాగలవు. అలా మన వస్తువులకు సుంకాలను మనమే విధించగలం. ఇప్పుడు అమెరికా సుంకాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మనకు అవసరమున్న వస్తువులనే దిగుమతి చేసుకుంటే సుంకాల బాధతో పాటు, విదేశీమారకం బాధ తప్పుతుంది. కానీ దేశంలో ఇన్నేళ్లయినా ఈ విషయంలో మనం స్పష్టతతో లేమా అన్న అనుమానం కలుగుతోంది. అందుకే విదేశాలు ముఖ్యంగా అమెరికా లాంటి దేశాలు తీసుకునే నిర్ణయాలతో మన ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతున్నాం. చైనాలో అలాంటి పరిస్థితి మాత్రం కానరావడం లేదు. అందుకే అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో మన దేశంలోని



సామాన్యులందరిపై ప్రభావం పడుతున్నది. సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇటీవల ట్రంప్ తీసుకున్న పలు నిర్ణయాలతో డాలర్ క్రమంగాబలపడుతున్నది.అదే క్రమంలో మన రూపాయి మరింత బలహీన పడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియా నుంచి వేల కోట్లను యూఎస్‌కు తరలించుకుపోతుండడంతో మన స్టాక్‌మార్కెట్లు కుదేలవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్రమంగా పతనమై.. మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల రేట్లు పెరుగు తున్నాయి. దీంతో విదేశీ మరకాల నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసరాల రేట్లు పైకి ఎగబాకుతున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు గోల్డ్ వైపు చూస్తుండడంతో వాటి రేట్లు సైతం అనూహ్యంగా అందనంతగా పెరుగుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 100కు, గోల్డ్‌రేట్‌రూ.లక్షకు చేరుతుందని.. దీని వల్ల మనదేశంలోని సామాన్యులపై మరింత భారం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బంగారం ధరలు చుక్కలు చూపుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రోజురోజుకూ పతన మవుతున్నది. ఇటీవలి కాలంలో వేగంగా పడిపోతున్న రూపాయి మారకం విలువ ఫిబ్రవరి 5న 87.38 ఆల్ టైమ్ కనిష్టానికి చేరింది. గతేడాది నవంబర్6న అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌విజయం సాధించడంతో డాలర్ బలపడ్తూ వస్తున్నది. ఇది రూపాయి విలువపై ప్రభావం చూపుతున్నది. నవంబర్ 5న డాలర్‌తో పోలిస్తే రూ. 84.16 గా ఉన్న రూపాయి విలువ క్రమంగా తగ్గుతూ డిసెంబర్19న 85 మార్క్ చేరింది. ట్రంప్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించాక దూకుడుగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో కేవలం నెలన్నర వ్యవధిలో డాలర్‌విలువ 2 రూపాయల మేర పెరిగింది. ఇటీవల ట్రంప్.. కెనడా, మెక్సికో దేశాల వస్తువులపై
25 శాతం, చైనా వస్తువులపై 10 శాతం దిగుమతి సుంకం విధించారు. దీంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు నెలకొని డాలర్ బలపడుతుండగా, డాలర్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉన్న ఆసియా కరెన్సీలు పతనం అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ రాణిస్తుండడం, అక్కడ బాండ్లపై మంచి రిటర్న్స్ వస్తుండటంతో మన దగ్గర విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తున్నాయి. మన స్టాక్ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు జనవరి నుంచి ఇప్పటివరకు రూ. 68,441 కోట్లకు పైగా వెనక్కి పట్టుకు పోయారు. దీని వల్ల స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోతోంది. డాలర్లకు డిమాండ్ పెరిగి, రూపాయి బలహీనపడుతోంది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు దారుణంగా పెరిగిపోతున్నాయి. దీంతో దిగుమతులు ఖరీదవుతున్నాయి. మరోపక్క ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు, లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి, ఉద్యోగాల్లో కోత, సరకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. అటు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు, ఖర్చుల మొత్తం పెరిగి తల్లిదండ్రులు తల పట్టుకుంటున్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడంతో మున్ముందు నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయనే భయాందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో దేశీయంగా మానవవనులను ఉపయోగించుకోవాలి. ఏదో ఒకపనిద్వారా ప్రపంచానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. దీంతో నిరుద్యోగం నిర్మూలించడంతో పాటు, వస్తూత్పత్తి పెరిగి, అంతర్జాతీయ మార్కెట్‌లో నిలదొక్కుకోగలం.

# వంశీ చరిత్ర మొత్తం అరాచకమే

## మాజీమంత్రి జవహర్ విమర్శలు

అమరావతి,ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి:వైసీపీ నేత వల్లభనేని వంశీ చరిత్ర మొత్తం అరాచకమయమని మాజీమంత్రి జవహర్ ఆరోపించారు. గన్నవరం పార్టీ కార్యాలయం దాడి ఘటనలో 71వ నిందితుడిగా ఉన్న వంశీ తానంతట తానే వచ్చి కిడ్నాప్ కేసులో ఏ1గా ఇరుక్కున్నారని అన్నారు. కేవలం తాడేపల్లి ప్యాలెస్ పెద్ద సైకో జగన్‌ను సంతృప్తి పరిచేందుకు ఇష్టానుసారం విధ్వంసం సృష్టించారని అన్నారు. కేసు నుంచి తప్పించుకునేందుకు ఎస్సీ యువకుడు




సత్యవర్ధన్‌ను బలిపశువును చేద్దామని చూసి అడ్డంగా దొరికాడని అన్నారు. తన అహంకార ప్రదర్శనకు ఎస్సీ యువకుడిని తక్కువ చులకన చేయాలనుకున్నారని చెప్పారు. వంశీ లాంటి దుర్మార్గులను సంఘ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. వంశీ లాంటి వారు జైల్లో ఉంటేనే సమాజానికి మంచిదని జవహర్ తెలిపారు.

# పెళ్లిళ్లపై బంగారం ధరల ప్రభావం

**రోజురోజుకూ పెరుగుదలతో ఆందోళన**

**ధరలను అందుకోలేక పోతున్న సామాన్యులు**

విజయవాడ,ఫిబ్రవరి 14ఆంధ్ర ప్రగతి: అసలే మాఘమాసం కావడంతో తెలుగు రాష్ట్రాల్లో మార్చి 26 దాకా లక్షలాది పెళ్లిళ్లు జరగనున్నాయి. దీంతో పెరిగిన బంగారం రేట్లను చూసి ఆడపిల్లల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. క్రమంగా బంగారం ధరలు పెరుగుతూ హడలెత్తిస్తున్నాయి. పుస్తెలు చేయించడాని కే మూర్ఛ వచ్చేంతగా ధరలు పెరుగుతున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధర దాదాపు 80వేలకు చేరువలో ఉంది. వెండి ధర కిలోపై రూ.వెయ్యి పెరిగి రూ. లక్షా7వేలుగా నమోదైంది. ఎన్నడూ లేని విధంగా రూ. 86 వేలు దాటిన బంగారం ధరలను చూసి అందరూ షాక్ కు గురవుతున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో జనవరి 1న 24 క్యారెట్ల బంగారం రూ. 78వేలు, 22 క్యారెట్ల బంగారం రూ. 71,500 పలికింది. నెల



వ్యవధిలోనే బంగారం ధర రూ. 8వేలకు పైగా పెరగడం గమనార్హం. అమెరికాలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక యూఎస్ డాలర్ బలపడ్తున్నది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియాలో తమ పెట్టుబడులను ఉపసంహరిం చుకుంటుండడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల బాటలో పయనిస్తున్నాయి. ఫలితంగా దేశీయ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెడ్తుండడం వల్లే గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. మున్ముందు 10 గ్రాముల బంగారం ధర రూ.లక్ష దాటడం ఖాయమని అంచనా వేస్తున్నారు. పెళ్లిళ్ల సమయంలో బంగారం రేట్లు అనూహ్యంగా పెరగడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. నిజానికి జనవరి 30న మాఘమాసం ప్రారంభమైంది. ఫిబ్రవరి 2 నుంచి మార్చి 26 వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది పెళ్లిళ్లు, గృహప్రవేశాలు జరగనున్నాయి. తెలుగిండ్లలో బంగారం లేకుండా పెళ్లిళు జరగవంటే అతిశయోక్తి కాదు. ఆయా కుటుంబాలు తాహతును బట్టి పెళ్లి
కూతుర్లకు, ఆడపడుచులకు తులాల కొద్దీ బంగారు ఆభరణాలు కొనడం ఆనవాయితీ. కానీ పెరిగిన బంగారం ధరలతో వధువుల తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. అలాగే పట్టుచీరలు, ఆహార పదార్థాలతో పాటు అన్ని వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

# 24న 'హరిహర వీరమల్లు' నుంచి 'కొల్లగొట్టిందిరో' సాంగ్ రిలీజ్




పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా నుంచి ప్రేమికుల రోజు సందర్భంగా బిగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా సెకండ్ సింగిల్ విడుదల తేదీని ప్రకటించారు. 'కొల్లగొట్టిందిరో' అంటూ సాగే... రొమాంటిక్ సాంగ్ ను ఫిబ్రవరి 24న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ మేరకు హీరోహీరోయిన్లు పవన్ కల్యాణ్, నిధి అగర్వాల్ లతో కూడిన రొమాంటిక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో నిధి అగర్వాల్ ను పవన్ పొగుడుతున్నట్లుగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. పవన్ వాలంటైన్స్ డే ట్రీట్ ఇచ్చారంటూ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా, హరిహర వీరమల్లు చిత్రం పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా వస్తున్న విషయం తెలిసిందే. క్రిష్ జాగర్లమూడి ఈ చిత్ర సగభాగానికి పైగా దర్శకత్వం వహించారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఆయన తప్పుకోవడంతో మిగిలిన భాగానికి నిర్మాత ఏఎం రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ స్వరకర్త కీరవాణి బాణీలు అందిస్తున్న ఈ చిత్రాన్ని మార్చి 28న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు.


# ఆ వాలెంటైన్స్ డేను ఎప్పటికీ మర్చిపోలేను

: రకుల్



టాలీవుడ్ లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు లోని అగ్ర హీరోలందరితో సినిమాలు చేసింది. రకుల్ చివరిగా ఇండియన్2 సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించింది. ఆ మూవీలో పెద్దగా గుర్తింపు లేని పాత్ర చేసిన రకుల్ ప్రస్తుతం తన భర్త నిర్మాణంలో ఓ సినిమాలో నటిస్తోంది. రకుల్ బాలీవుడ్ యాక్టర్ కం ప్రొడ్యూసర్ జాకీ భగ్నానీని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. 2021 నుంచి ప్రేమలో ఉన్న రకుల్, జాకీ గతేడాది ఫిబ్రవరిలో పెళ్లి చేసుకున్నారు. తన లైఫ్ లో వాలెంటైన్స్ డే ను మరిచిపోలేనని చెప్తోంది రకుల్ ప్రీత్ సింగ్. 2022లో వచ్చిన కల్ పుతలీ సినిమా టైమ్ నుంచి జాకీకి తనకు ప్రేమ మొదలైందని రకుల్ వెల్లడించింది.ఆ ఇయర్ లోనే తామిద్దరూ కలిసి మొదటి వాలెంటైన్స్ డే జరుపుకున్నట్టు తెలిపింది రకుల్. ఓ హోటోల్లోని గ్రీన్ హౌస్ ఏరియాలో జాకీ క్యాండిల్ లైట్ డిన్నర్ అరేంజ్ చేసి ఓ వైపు గిటారిస్టుల పాటలు వింటుండగా, తన కోసం గులాబీ పూలు, బొకేలు తెచ్చి సర్‌ప్రైజ్ చేశాడని, ఆ వాలెంటైన్స్ డే తనకెప్పటికీ గుర్తుండిపోతుందని రకుల్ తెలిపింది. జాకీ లాంటి భర్త రావడం తన అదృష్టమని, ఇద్దరి ఆలోచనలు ఒకేలా ఉంటాయని, తాను చాలా హైపర్ అని, జాకీ కూల్ అని అందుకే లైఫ్ చాలా బ్యాలెన్స్ గా ఉందని చెప్తున్న రకుల్, ఏ విషయం గురించైనా తామిద్దరం కలిసి ఓపెన్ గా మాట్లాడుకుంటామని, ఒకరినొకరం సపోర్ట్ చేసుకుంటామని, పెళ్లికి ముందు తామెలా ఉన్నామో ఇప్పటికీ అంతే ఉన్నామని చెప్పుకొచ్చింది.భార్యాభర్తల మధ్య స్ట్రాంగ్ రిలేషన్ ఉండాలంటే దానికి నమ్మకం ఎంతో ముఖ్యమని, ఒకరినొకరు పూర్తిగా నమ్మాలని, ఆ నమ్మకమే బంధాన్ని మరింత స్ట్రాంగ్ గా చేస్తుందని చెప్తున్న రకుల్, పార్టనర్‌లో మంచి ఫ్రెండ్ ను చూసుకుంటే ఆ బంధం ఎప్పుడూ బలంగా ఉంటుందని, జీవితం హ్యాపీగా ముందుకెళ్లాలంటే నమ్మకం, స్నేహం, విశ్వాసం ఎంతో ముఖ్యమని చెప్పింది. ఇక పెళ్లి తర్వాత జీవితం గురించి చెప్తూ తన జీవితం పెళ్లయ్యాక మరింత బెటర్ అయిందని, అన్నీ అర్థం చేసుకునే జీవిత భాగస్వామి దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని రకుల్ తెలిపింది.

# మళ్లీ మాలీవుడ్ లో కళావతి!



కీర్తి సురేష్ అలియాస్ కళావతి మాలీవుడ్ లో కెరీర్ ప్రారంభించి టాలీవుడ్ లో ఎంతగా ఫేమస్ అయిందన్నది చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ టూ బాలీవుడ్ కి కూడా వెళ్లింది. ప్రస్తుతం అక్కడా సినిమాలతో పాటు, వెబ్ సిరీస్ ల్లో కూడా నటిస్తోంది. ఒకానొక దశలో తెలుగులో అవకాశాలకు దూరమవుతోంది అనుకుంటోన్న సమయంలో సిస్టర్ రోల్స్, గెస్ట్ రోల్స్ కి సైతం సై అని మళ్లీ హీరోయిన్ గా ఫాంలోకి వచ్చింది. అప్పటి నుంచి కీర్తి కెరీర్ మరింత బిజీగా మారింది. ఈ క్రమంలో అమ్మడు సొంత భాష మాలీవుడ్ కి మాత్రం దూరమైంది. టాలీవుడ్ లో సినిమాలు చేసినా పేర్లలల్ గా అప్పుడప్పుడు మాలీవుడ్ లోనూ సినిమాలు చేసింది కొంత కాలం. అయితే తర్వాత కాలంలో మాలీవుడ్ లో సినిమాలు తగ్గించింది. అమ్మడు అక్కడ సినిమాలు చేసి మూడేళ్లు అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా కళావతి అక్కడ కొత్త ప్రాజెక్ట్ కి సైన్ చేసింది. ఈ విషయాన్ని నటుడు ఆంటోనీ థామస్ రివీల్ చేసాడు. ప్రస్తుతం ఆంటోని కొన్ని సినిమా షూటింగ్ ల్లో బిజీగా ఉన్నానని, ఈ సినిమాల తర్వాత కీర్తి తో ఓ సినిమా చేస్తున్నట్లు వెల్లడించాడు. ఆ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తానన్నాడు. ఇప్పటికే కీర్తి సురేష్ టివినో థామస్ సరసన %-%వాషీ%-% అనే సినిమాలో నటించింది. ఆ తర్వాత మళ్లీ మరో సినిమా చేయలేదు. మళ్లీ ఇప్పుడు అదే హీరోతో సొంత భాషలో కంబ్యాక్ అవుతోంది. ప్రస్తుతం కీర్తి సురేష్ తమిళ్ లో ఓ చిత్రం, హిందీలో ఓ చిత్రంలో నటిస్తోంది. తెలుగులో అవకాశాలు వస్తున్నా? ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటికే అమ్మడు గ్లామర్ గేట్లు కూడా ఎత్తేసిన నేపథ్యంలో ఛాన్సులొస్తున్నాయి. కానీ కంగారు పడకుండా కమిట్ అవుతుంది. %-%అక్కా%-% అనే వెబ్ సిరీస్ లో బోల్డ్ బ్యూటీ రాధికా ఆప్టేతో పోటీ పడి నటిస్తోన్న సంగతి తెలిసిందే.

# నన్ను తొక్కాలన్నా, పైకి లేపాలన్నా అది అభిమానుల చేతిలోనే ఉంది: మంచు మనోజ్



'జగన్నాథ్' అనే మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్ కి హాజరైన సందర్భంగా హీరో మంచు మనోజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "నాకు ఎన్ని కష్టాలు వచ్చినా, ఎంతమంది నాపై బురద చల్లాలని చూసినా, ఆ నాలుగు గోడల మధ్యకు రానీయకపోయినా మీ గుండెల్లో నుంచి మాత్రం నన్ను తీయలేరు. అభిమానులే నా దేవుళ్లు, నా కుటుంబం, నాకన్నీ. నన్ను తొక్కాలన్నా, పైకి లేపాలన్నా అది అభిమానుల చేతిలోనే ఉంది. నన్ను ఏం చేయాలన్నా అది ఫ్యాన్స్ వల్లే అవుతుంది. న్యాయం కోసం నిలబడ్డానంటే అది జరిగే వరకూ నేను ఎంత దూరమైనా వెళతాను" అని మనోజ్ అన్నారు. ఇక ఈ రోజుల్లో సినిమా తీయడం అనేది తేలికైన విషయం కాదన్నారు. రూ.కోటితో తీసినంత మాత్రాన చిన్న సినిమా కాదు, రూ. వేల కోట్లతో తీస్తే.. పెద్ద సినిమా అయిపోదన్నారు. సినిమా అంటే సినిమానే అని, బాగుందా? లేదా? అనేది ముఖ్యమన్నారు. సినిమా గొప్పది కాబట్టే తాను తల్లితో పోలుస్తుంటానని మనోజ్ చెప్పుకొచ్చారు.

# టాలీవుడ్ పై రణబీర్ ఫోకస్..



బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ కూడా ఈ మధ్య తెలుగు ప్రేక్షకులకు బాగానే దగ్గరవుతున్నాడు. 'బ్రహ్మాస్త్రం' సినిమా ద్వారా టాలీవుడ్ ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకున్నారు. అప్పట్లో చేసిన తెలుగు ప్రమోషన్స్‌లో చూపిన ఎఫర్ట్, మన హీరోలపై చూపించిన గౌరవం, ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయి. బాలీవుడ్ హీరో అయినా తెలుగు ప్రేక్షకులతో నేరుగా కనెక్ట్ కావడం రణబీర్ ప్రత్యేకత. ఇప్పుడు ఆ బాండింగ్ ను మరింత పెంచడానికి రణబీర్ కపూర్ మరో క్రేజీ ప్లాన్ వేశారట. టాలీవుడ్ జాతీయ స్థాయిలో మరింత ప్రాధాన్యత పొందుతోన్న విషయం తెలిసిందే. రాజమౌళి, సుకుమార్, ప్రశాంత్ నీల్, సందీప్ రెడ్డి వంగ లాంటి దర్శకుల సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టిస్తున్నాయి. బాలీవుడ్ సహా ఇతర భాషల స్టార్ హీరోలు టాలీవుడ్‌కు మక్కువ చూపడం పెరిగింది. ఇప్పటికే దుల్కర్, శివకార్తికేయన్, ధనుష్ లాంటి స్టార్ హీరోలు డైరెక్ట్ తెలుగు దర్శకులతో వర్క్ చేస్తుండడం విశేషం. ఈ ట్రెండ్‌లో ఇప్పుడు రణబీర్ కపూర్ కూడా తెలుగులో స్ట్రెయిట్ మూవీ చేయాలని ఆసక్తి చూపుతున్నట్లు ఫిల్మ్ నగర్‌లో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, రణబీర్ కపూర్ తన తదుపరి సినిమా కోసం ప్రముఖ తెలుగు నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు టాక్. రణబీర్ కపూర్ ఇటీవల 'యానిమల్' సినిమాతో తెలుగు ప్రేక్షకులను శభాష్ అనిపించుకున్నారు. ఆ సినిమాలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగ, రణబీర్‌ను ఎవరూ ఊహించని విధంగా న్యూ అవతార్‌లో చూపించారు. ఈ సినిమా రూ.700 కోట్లకు పైగా వసూలు చేసి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ కాంబినేషన్ సక్సెస్ తర్వాత రణబీర్ తెలుగులో మరో క్రేజీ ప్రాజెక్ట్ చేయాలనే ఆలోచనలో ఉన్నారట. ఈ సినిమా కోసం రణబీర్ కపూర్ ఓ టాప్ తెలుగు దర్శకుడిని లైన్‌లో పెట్టినట్లు సమాచారం. ఆ దర్శకుడి పేరు ఏంటనే విషయంలో ఇంకా సరైన క్లారిటీ అయితే లేదు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందించబోతున్నట్లు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇది రణబీర్‌కు టాలీవుడ్‌లో స్ట్రెయిట్ ఎంట్రీ ఇవ్వడమే కాదు, తెలుగులో ఆయనకున్న ఫ్యాన్ బేస్‌ను మరింత పెంచే చాన్స్ అని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# సలార్ 2 మరింత లేట్..!




రెబల్ స్టార్ ప్రభాస్ వరుస సినిమాలైతే కమిట్ అవుతున్నాడు కానీ వాటికి సంబంధించిన షూటింగ్స్ మాత్రం లేట్ అవుతూ వస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సినిమా ఇప్పటికే సెట్స్ మీదకు వెళ్లి రెండేళ్లు అవుతుంది. ఆ సినిమా అసలైతే ఏప్రిల్ లో రిలీజ్ అనుకున్నా ఇప్పుడు ఆ డేట్ కష్టమే అని తెలుస్తుంది. ఇక మరోపక్క హను రాఘవపూడితో ఫౌజీ సినిమా కూడా సెట్స్ మీద ఉంది. రాజా సాబ్ చివరి దశకు చేరుకోగా ఫౌజీ సినిమాను కూడా శరవేగంగా షూట్ చేస్తున్నాడు ప్రభాస్.%ఇక నెక్స్ట్ ప్రభాస్ సందీప్ వంగ డైరెక్షన్ లో చేయబోతున్న స్పిరిట్ సినిమాను కూడా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లబోతుందని తెలుస్తుంది. దీనితో పాటు కల్కి 2 కూడా చేయాల్సి ఉంది. ఐతే స్పిరిట్ సినిమా ఈ ఇయర్ ఎండింగ్ లో మొదలై నెక్స్ట్ ఇయర్ ఎండింగ్ వరకు షూట్ జరుగుతుంది. మధ్యలో కల్కి 2 ని మొదలు పెట్టి దాన్ని పూర్తి చేస్తాడని తెలుస్తుంది. ఐతే ప్రభాస్ సినిమాల లిస్ట్ లో ఇంకా సలార్ 2 కూడా ఉంది. సలార్ 2 సినిమా ను ప్రశాంత్ నీల్ సలార్ 1 కన్నా భారీగా తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్నాడు.ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమాకు రెడీ అవుతున్నాడు. తారక్ డేట్స్ ఇవ్వడమే ఆలస్యం సినిమాను మొదలు పెట్టబోతున్నాడు. ఐతే ఈ సినిమా ఎలా లేదన్నా కూడా రెండేళ్లు పట్టే ఛాన్స్ ఉంది. సో సలార్ 2 కన్నా ముందు ఎన్టీఆర్ సినిమా చేస్తాడు. ఐతే తారక్ సినిమా కూడా రెండు భాగాలు చేసే ఆలోచన ఉన్నట్టు తెలుస్తుంది. సో ఎలా లేదన్నా సలార్ 2 సినిమా 2028 లోనే సెట్స్ మీదకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి.